జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | సోమవారం 4 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com




## ఎన్నికల ఎఫెక్ట్.. 'తమిళనాట 6.5 లక్షల కొత్త ఓటర్లు'

- బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదంలో ఉండగా.. తమిళనాడులో మాత్రం 6.5 లక్షల మంది ఓటర్లు పెరిగారు.
- పెరిగిన ఓటర్లను శాశ్వత వలస కార్మికులు అని పిలిస్తే అసలైన వలస కార్మికులను అవమానించినట్లు అవుతుంది
- కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం



## నితిన్ గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు..

- రంగంలోకి పోలీసులు
- మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఉన్న నితిన్ గడ్కరీ నివాసంలో బాంబు పెట్టినట్లు ఓ వ్యక్తి.. పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు
- ఎటువంటి పేలుడు పదార్థాలు దొరకకపోవడంతో అది నకిలీ బెదిరింపు అని తేల్చారు



## మూడో రోజుకు చేరిన ఆపరేషన్ అఖల్..

- ఆరుగురు ఉగ్రవాదులు హతం
- ఆపరేషన్ అఖల్ శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే.
- మరోవైపు ముష్కరుల కాల్పుల్లో సీఆర్‌పీఎఫ్ జవాన్ గాయపడ్డారు

# బల్లికురవ గ్రానైట్ క్వారీలో ప్రమాదం



- క్వారీ అంచు విరిగిపడి ఆరుగురు వ్యక్తులు మృతి
- మృతులను ఒడిశా వాసులుగా గుర్తించారు
- ప్రమాద సమయంలో క్వారీలో 16మంది పనిచేస్తున్నట్లు సమాచారం.
- ఈ ప్రమాదంపై అధికారులతో సీఎం మాట్లాడారు
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి
- ఈ ఘటనపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ

**బాపట్ల**

జిల్లాలోని బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో ప్రమాదం చోటు చేసుకుంది. క్వారీ అంచు విరిగిపడి ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. మృతులను ఒడిశా వాసులుగా గుర్తించారు. ప్రమాద సమయంలో క్వారీలో 16మంది పనిచేస్తున్నట్లు సమాచారం. వెంటనే అప్రమత్తమైన అధికారులు క్వారీలో సహాయక చర్యలు చేపట్టారు. బల్లికురవ సమీపంలోని గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు జరగటం సర్వసాధారణం అయిపోయింది. క్వారీల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న - మిగతా3లో



## అన్నీ గుర్తు పెట్టుకుంటాం

- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు
- కనీసం కాలువల్లో గుర్రపు డెక్క కూడా తీయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది
- కాలువలో గుర్రపు డెక్క ప్రభుత్వం తొలగించాలి
- ప్రభుత్వానికి చేతకాకపోతే గుర్రపు డెక్క తొలగించడానికి రైతులకు అవకాశం ఇవ్వాలి

## ఆయనకు ఏమైనా కారణాలుండొచ్చు

- రాహుల్ వ్యాఖ్యలపై థరూర్
- వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా వాషింగ్టన్ న్యూఢిల్లీకి చాలా ముఖ్యమైంది
- ఎందుకంటే భారత్ నుంచి అమెరికాకు దాదాపు 90 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అవుతున్నాయి
- ఇరుదేశాల మధ్య సముచిత వాణిజ్య ఒప్పందం కుదిరేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి



## పెట్టుబడులపై జగన్ అండ్ కోవి అసత్య ప్రచారం

- మంత్రి సత్యకుమార్ ధ్వజం
- ఏపీ అసెంబ్లీ సమావేశాలకు జగన్ రావాలి
- వారి పార్టీ నేతలు లాగా తాము అవహేళనగా మాట్లాడం
- రప్పా రప్పా భాష మాట్లాడమని చెప్పుకొచ్చారు.
- జగన్ కూడా జైలుకు వెళ్లాల్సి వస్తోందని తెలిసే...
- సానుభూతి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారు



## భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి మాట్లాడుతున్నారు

- కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను చూసి జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిపోతోంది
- భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి జగన్ అండ్ కో మాట్లాడుతున్నారు
- జగన్ లాంటి రాజకీయం ఎప్పుడూ చూడలేదు
- జగన్ అండ్ కోపై మంత్రి పార్థసారథి ఫైర్



**అమరావతి**


వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను చూసి జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిపోతోందని విమర్శించారు. భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి జగన్ అండ్ కో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నిన్న జగన్ చేసిన వ్యాఖ్యలు చూస్తే ఆయనలో - మిగతా3లో

# ఉత్తరాంధ్ర వెలుగులు

**విశాఖపట్టణం**



ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ విమానాశ్రయానికి ముహూర్తం ఖరారయింది. 2026లోనే ఈ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రిగా ఇదే ప్రాంతానికి చెందిన యువ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఉండటంతో ఇక ఈ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి అధికారులు రేయింబవళ్లు కష్టపడుతున్నారు. మంత్రి ఇలాకాలో అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి చేసి వీలయితే ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి.అయితే విశాఖపట్నం ఎయిర్ పోర్టు కు ప్రత్యామ్నాయంగా ఈ భోగాపురం విమానాశ్రయం రూపుదిద్దుకోవడం, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా మారడంతో విమానల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశముంది. ఇతరదేశాలకు వెళ్లాలంటే ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరుకు వచ్చివెళ్లాల్సిఉంది.కానీ ఇకపై ఈ విమానాశ్రయం నుంచి రద్దీని బట్టి నేరుగా ఇతరదేశాలకు విమానాలను ప్రయివేటు సంస్థలు నడిపే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు.దీనివల్లసమయం తగ్గడంతో పాటు - మిగతా3లో



## యూపీలో ఘోర ప్రమాదం... కాలువలోకి దూసుకెళ్లిన కారు

- ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- సరయూ కాలువలోకి దూసుకెళ్లిన భక్తుల వాహనం
- ఈ ఘటనలో 11 మంది దుర్మరణం, నలుగురికి గాయాలు
- మృతుల కుటుంబాలకు సీఎం యోగి రూ. 5 లక్షల పరిహారం
- ప్రధాని మోదీ రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటన

## ఎల్వీ సుబ్రహ్మణ్యం ఏఐపై అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం బాధాకరం



- తిరుమలలో ఏఐ టెక్నాలజీ వినియోగంపై మాజీ ఈఓ ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు
- సుబ్రహ్మణ్యం కామెంట్స్‌పై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తీవ్ర స్పందన
- ఏఐపై అవగాహన లేకుండా మాట్లాడటం బాధాకరమని పేర్కొన్న నాయుడు

**తిరుమల**

శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రతిష్ఠాత్మకంగా తీసుకురానున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీపై టీటీడీ మాజీ ఈఓ, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం తన అభిప్రాయాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. కేవలం కొన్ని గంటల్లోనే శ్రీవారి దర్శనం కుదరని పని అని, ఏఐ సాయంతో ఒక గంటలోనే స్వామి దర్శనం చేయించాలన్న ఆలోచనను టీటీడీ విరమించుకోవాలని ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై టీటీడీ ప్రస్తుత చైర్మన్ బీఆర్ నాయుడు తీవ్రంగా స్పందించారు. టీటీడీ ఈఓగా పనిచేసిన అనుభవం ఉన్న సీనియర్ అధికారి ఏఐ టెక్నాలజీపై సరైన అవగాహన లేకుండా ఇలా మాట్లాడటం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. సామాన్య భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్సులో గంటల తరబడి వేచి ఉండకుండా, కేవలం రెండు గంటలలోపే శ్రీవారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో టీటీడీ పాలకమండలి ముందుకు సాగుతోందని నాయుడు వివరించారు. ఇందుకోసం గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల సహకారంతో అత్యాధునిక ఏఐ టెక్నాలజీని ఉచితంగానే వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. దాతల సహాయంతో చేస్తున్న ఈ బృహత్కార్యాన్ని వృధా అంటూ - మిగతా2లో

# ఎన్నికల ఎఫెక్ట్..
# 'తమిళనాట 6.5 లక్షల కొత్త ఓటర్లు'

**ఢిల్లీ:** ఓటర్ లిస్టు విషయంలో ఎన్నికల సంఘంపై ఇప్పటికే ప్రతిపక్ష పార్టీ నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం మరో బాంబు పేల్చారు. తమిళనాడులో ఏకంగా 6.5 లక్షల మంది ఓటర్లు పెరిగారని చెప్పుకొచ్చారు. దీంతో ఓటర్ లిస్ట్‌పై కొత్త చర్చ మొదలైంది. బీహార్‌లో ఎన్నికల సంఘం నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడులో కూడా ఓటర్ల సంఖ్య పెరిగిందని కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం తెలిపారు. తాజాగా చిదంబరం ట్విట్టర్ వేదికగా.. 'ఎస్ఐఆర్ ప్రక్రియ మరింత ఆసక్తికరంగా మారుతోంది. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదంలో ఉండగా.. తమిళనాడులో మాత్రం 6.5 లక్షల మంది ఓటర్లు పెరిగారు. ఇది ఆందోళనకరమైన చర్య. చట్టవిరుద్ధమైనది. పెరిగిన ఓటర్లను శాశ్వత వలస కార్మికులు అని పిలిస్తే అసలైన వలస కార్మికులను అవమానించినట్లు



అవుతుంది. తమిళనాడు ఓటర్లు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం లేకుండా చేసేందుకు ఓట్ల పెంపుదల జరిగింది. ఎన్నికల సంఘం తన అధికారాలను దుర్వినియోగం చేస్తోంది. రాష్ట్రాల ఎన్నికల విధానాలను మార్చేందుకు ఈసీ ప్రయత్నిస్తోంది. ఈ అధికార దుర్వినియోగాన్ని రాజకీయంగా, చట్టబద్ధంగా ఎదుర్కోవాల్సిందే' అని పిలుపునిచ్చారు. ప్రతి భారతీయుడికి శాశ్వత నివాసం ఉన్న ఏ రాష్ట్రంలోనైనా నివసించడానికి, పని చేయడానికి హక్కు ఉంది. అది స్పష్టంగా సరైనది. బీహార్ ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్న లక్షల మంది వ్యక్తులు రాష్ట్రం నుండి శాశ్వతంగా వలస వెళ్లారు. కాబట్టి వారిని మినహాయించాలని ఎన్నికల సంఘం ఎలా నిర్ణయానికి వచ్చింది?. ఒక వ్యక్తి ఒక రాష్ట్రం నుండి శాశ్వతంగా వలస వెళ్లారు అని నిర్ధారణకు రాక ముందే, ప్రతి కేసుపై సమగ్ర విచారణ నిర్వహించకూడదా?. సామూహిక ఓటుహక్కుల తొలగింపు అనేది తీవ్రమైన సమస్య, అందుకే సుప్రీంకోర్టు పిటిషన్లను విచారిస్తోంది' అంటూ చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే చిదంబరం తన పోస్టుకు తమిళనాడు ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ట్యాగ్ చేశారు. తమిళనాడు ఓటరు జాబితాలో వలస కార్మికులను చేర్చడంపై అధికార డీఎంకేతో పాటు ప్రాంతీయ పార్టీలు కూడా ఆందోళన వ్యక్తం చేశాయి.

# దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కేంద్రం గుడ్‌న్యూస్..
# 35 రకాల మందుల ధరలు తగ్గిస్తూ నిర్ణయం..!

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కేంద్రం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా 35 రకాల మందుల ధరలను తగ్గించింది. దేశ ప్రజలకు ప్రజలకు మందులను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలు విక్రయిస్తున్న 35 ఔషధాల రిటైల్ ధరలను తగ్గించింది. ఈ ఒంటినొప్పులు, గుండెసంబంధిత, మధుమేహం, మానసిక వ్యాధుల చికిత్సకు ఉపయోగించే ఔషధాలపై తగ్గింపు వర్తించనున్నది. దాంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊరట కలుగన్నుది. ఈ మేరకు రసాయనాలు-ఎరువుల మంత్రిత్వ శాఖ ఈ ఉత్తర్వులను మేరకు జారీ చేసింది. యేసిలోఫెనాక్, పారాసెటమాల్, ట్రైప్సిన్ కైమోట్రిప్సిన్ ఫిక్స్‌డ్-డోస్ కాంబినేషన్, అమోక్సిసిలిన్-పొటాషియం క్లావ్యులానేట్, అటోర్వాస్టాటిన్, ఎంపాగ్లిఫ్లోజిన్, సిటాగ్లిప్టిన్, మెట్‌ఫార్మిన్ వంటి మందులున్నాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ విక్రయించే యేసిలోఫెనాక్-పారాసెటమాల్-ట్రైప్సిన్ కైమోట్రిప్సిన్ మాత్ర ధరను



రూ.13గా నిర్ణయించింది. క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ విక్రయించే అదే ఫార్ములేషన్ ధరను 15.01గా పేర్కొంది. గుండె సంబంధిత వ్యాధులున్న వారు విస్తృతంగా వాడే మెడిసిన్ అయిన అటోర్వాస్టాటిన్ 40 %ఎస్త్ర% ం క్లోపీడొగ్రెల్ 75 %ఎస్త్ర% మాత్రల ధరలను రూ.25.61గా నిర్ణయించింది. చిన్నపిల్లలకు ఉపయోగించే సెఫిక్సిమ్, పారాసెటమాల్ ఓరల్ సస్పెన్షన్స్, విటామిన్ డీ లోపం ఉన్న వారిలో వాడే కోలికాల్సిఫెరాల్ డ్రాప్స్, డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ ధర రూ.31.77కి తగ్గించింది. రిటైర్లు, డీలర్లు అందరూ మెడికల్ షాపుల్లో తాజా ధరల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించింది. ఎక్కువకు ధరకు ఆయా మందులను విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఔషధ ధరల నియంత్రణ ఆర్డినెన్స్ 2013, ఎసెన్షియల్ కమెడిటీస్ యాక్ట్ 1955 ప్రకారం జరిమానాలు విధించనున్నట్లు తెలిపింది. ఆయా మెడిసిన్ల ధరలు మినహాయించామని.. అదనంగా జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. ఔషధ తయారీ కంపెనీలు కొత్త ధరల జాబితాను ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో అప్‌డేట్ చేసి.. ఎన్‌పీపీఏ, రాష్ట్రాల డ్రగ్ కంట్రోలర్స్‌కు సమర్పించాలని ఆదేశించింది. తాజా ఆదేశాలతో ఆయా ఔషధాలపై ఇప్పటికే ఉన్న ధరల ఉత్తర్వులు రద్దయినట్లు స్పష్టం చేసింది.

# అసహజ మరణాల రికార్డులు డిలీట్
# ధర్మస్థలలో మరో షాకింగ్ విషయం

**ఇంటర్నెట్ డెస్క్:** ధర్మస్థలలో దాదాపు 15 ఏళ్లలో చోటుచేసుకొన్న అసహజ మరణాల రికార్డులు మాయం అయ్యాయి. ఈ విషయాన్ని సమాచార హక్కు చట్టం కార్యకర్త ఒకరు వెలుగులోకి తీసుకొచ్చారు. తాను వందకు పైగా యువతులు, మహిళల మృతదేహాలను పూడ్చానని ఓ పారిశుద్ధ్య కార్మికుడి ప్రకటన సంచలనం సృష్టిస్తున్న వేళ ఈ విషయం బయటకు రావడం గమనార్హం. బెళ్తంగడి పోలీసులు 2000-2015 మధ్య అసహజ మరణాల రికార్డును ఓ పద్ధతి ప్రకారం తొలగించినట్లు ఆర్టీఐ కింద చేసిన దరఖాస్తులో వెల్లడైంది. ఈ మేరకు అన్ నేచురల్ డెత్ రిజిస్టర్‌లో ఆ వివరాలు ఉన్నాయని ఓ ఆంగ్లపత్రిక కథనంలో పేర్కొంది. ఇదే సమయంలో పెద్ద సంఖ్యలో అనుమానాస్పద, లెక్కలోకి రాని మరణాలు చోటు చేసుకొన్నట్లు ఆరోపణలున్నాయి. తాజాగా ఆర్టీఐ కార్యకర్త జయంత్ సిట్ వద్ద ఫిర్యాదు చేశారు. ఓ యువతి మృతదేహాన్ని అక్రమంగా పాతిపెట్టడం తాను చూశానని.. అధికారులు కూడా అక్కడే ఉన్నారని దానిలో



పేర్కొన్నారు. దీంతో సిట్ ఫిర్యాదు నమోదు చేసి.. ఆ మృతదేహాన్ని వెలికి తీయాల్సి ఉంది. పోలీసుల పనితీరు తెలుసుకోవడానికి జయంత్ చాలా కాలం నుంచి ఆర్టీఐని వాడుకొంటున్నారు. ఆచూకీ గల్లంతైన వ్యక్తులు, వారి ఫొటోలను తాను చాలా కాలం క్రితమే బెళ్తంగడి పోలీసులను అడిగినట్లు చెప్పారు. కానీ, తమ వద్ద ఉన్న పత్రాలు, పోస్టుమార్టం రిపోర్టులు, వాల్‌పోస్టర్లు, నోటీసులు, ఫొటోగ్రాఫ్‌లు సాధారణ పరిపాలన పరమైన ఆదేశాల మేరకు నాశనం చేసినట్లు వారు చెప్పారన్నారు. దీంతో ఆగస్టు 2వ తేదీన సిట్ వద్ద ఫిర్యాదు నమోదు చేసినట్లు చెప్పారు. గతంలో ఓ యువతి మృతదేహం పోలీసులకు లభించగా.. దానిని నిబంధనలు ఉల్లంఘించి ఘోరంగా పాతిపెట్టారన్నారు. ఇప్పుడు మృతదేహ అవశేషాలు దొరికినా.. వాటిని ఎవరితో పోలుస్తారని ప్రశ్నించారు. ధర్మస్థలలో తాను వందకు పైగా యువతులు, మహిళల మృతదేహాలను ఖననం చేశానని ప్రకటించిన ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు చూపించిన తొమ్మిది, పదో పాయింట్లలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తవ్వకాలు కొనసాగాయి. తొమ్మిదో ప్రాంతంలోనే తాను ఏడు మృతదేహాలను ఖననం చేశానని చెప్పడంతో కార్మికుల సాయంతో మధ్యాహ్నం వరకు మెల్లగా తవ్వకాలు చేయించారు. అక్కడ ఏమీ కనిపించకపోవడంతో మినీ బుల్డోజర్‌తో పనులు చేయించారు. అక్కడా ఏమీ లభించకపోవడంతో, పదో ప్రాంతానికి వెళ్లి తవ్వకాలు కొనసాగించారు.

# 'రెండు రూపాయల డాక్టర్' ఇకలేరు

**తిరువనంతపురం:** పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నిస్వార్థ సేవకుడు. డాక్టర్ ఏకే రైరూ గోపాల్ అలియాస్ 'రెండు రూపాయల డాక్టర్' ఆదివారం (ఆగస్టు 3న) కన్నుమూశారు. ఉత్తర కేరళలోని కన్నూర్‌లో వేలాది మంది జీవితాల్లో నిస్వార్థ సేవ చేసిన డాక్టర్ గోపాల్ పేదలు,అణగారిన ప్రజలకు దశాబ్దాలుగా(ఒక దశాబ్ధం అంటే 10ఏళ్లు) రెండు రూపాయిలకే వైద్యం అందించారు. డాక్టర్ ఏకే రైరూ గోపాల్ 50 ఏళ్ల పాటు అతి తక్కువకే రూ.2కే వైద్యం చేసేవారు. అందుకే ఆయనను అందరూ 'రెండు రూపాయల డాక్టర్..రెండు రూపాయల డాక్టర్' అని పిలుస్తుంటారు. ఇతర డాక్టర్లు ఒక్క ఓపీకి వందల్లో ఛార్జ్ చేస్తుంటే డాక్టర్ గోపాల్ మాత్రం పేషెంట్ స్థోమతను బట్టి రూ.40, రూ.50 మాత్రమే తీసుకునేవారు. అలా వైద్యం ఖరీదైన తరుణంలో డాక్టర్ గోపాల్ మాత్రం వైద్యంలో దాతృత్వం, నీతికి చిహ్నంగా నిలిచారు. వైద్యుడిగా సేవలందిస్తుండగా.. ఓ రోగి దారుణమైన పరిస్థితిని చూసి చలించిపోయారు. అలా ఆయన ప్రయాణం స్వచ్ఛంద సేవతో ప్రారంభమైంది. నాటి నుంచి ముఖ్యంగా రోజూవారి దినసరి కూలీలు, విద్యార్థులకు, పేదలకు అందుబాటులో సరసమైన వైద్యాన్ని అందించేందుకు తనని తాను అంకితం చేసుకున్నారు. విధులు నిర్వహించే సమయంలో తన మిత్రులు, కుటుంబ సభ్యులు,ఇంకెవరైనా తనని కలిసేందుకు వస్తే రోగులకు ఇబ్బంది కలగకుండా ఉండేదుకు.. తన ఇంటి గేటుకు ఓ బోర్డు తగిలలించారు. ఆ బోర్డులో రోగులకు చికిత్స చేసే సమయంలో తనకోసం ఎవరూ రావొచద్దు. ఒక వేళ రావాలని ప్రయత్నం చేస్తారేమో.. రావద్దు. చిరునవ్వుతో తిరిగి వెనక్కి వెళ్లిపోండి అని రాసి ఉంచారు. అంతలా తన వైద్య సేవల్ని అందించడంలో నిమగ్నమయ్యేవారు.

**ఆయన ఎందుకంత ప్రత్యేకం**

50 సంవత్సరాలకు పైగా వైద్య రంగంలో సేవ చేసిన ఆయన రూ.2 రూపాయలకే వైద్యం పొందేలా అవకాశం కల్పించారు. దినసరి కూలీలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజూ అర్ధరాత్రి 2:15 నుండే రోగుల కోసం వైద్య సేవలు ప్రారంభించి.. ఇలా ప్రతి రోజు 300-400 మంది వరకు రోగులకు చికిత్స అందించేవారు. తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే మందులే సూచించేవారు. గోపాల్‌కు తోడుగా ఆయన సతీమణి డాక్టర్ శకుంతల, సహాయకులు మందులు పంపిణీ చేయడంలో సహాయపడేవారు.

**డాక్టర్ గోపాల్ చేసిన సేవలకు గాను**

డాక్టర్ గోపాల్ చేసిన సేవలకు గాను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుండి కేరళలో ఉత్తమ ఫ్యామిలీ డాక్టర్ అవార్డు పొందారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆయన



సేవలను ప్రశంసిస్తూ "ప్రజల డాక్టర్" అని అభివర్ణించారు. ఆయన దగ్గరకు వెళ్లడం అంటే మందు (మెడిసిన్) కోసం కాదు, ప్రేమ కోసం అని స్థానికులు చెబుతుండగా..'ఆయనను కలిస్తే ఎలాంటి అనారోగ్య సమస్య అయినా ఇట్టే తగ్గిపోతుందనేది రోగుల నమ్మకం. డాక్టర్ గోపాల్ తదనంతరంతో ఆయన సోదరులు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రాజగోపాల్‌లు వైద్య సేవల్ని కొనసాగించనున్నారు.

## నితిన్ గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు..



**నాగపూర్:** ఇటీవలి కాలంలో బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ రావడం తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు రావడం సంచలనంగా మారింది. దీంతో, రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు చర్యలు చేపట్టారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఉన్న నితిన్ గడ్కరీ నివాసంలో బాంబు పెట్టినట్లు ఓ వ్యక్తి.. పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో, అప్రమత్తమైన పోలీసులు, బాంబ్‌స్క్వాడ్.. గడ్కరీ ఇంట్లో గాలింపు చర్యలు చేపట్టారు. సోదాల తర్వాత ఎటువంటి పేలుడు పదార్థాలు దొరకకపోవడంతో అది నకిలీ బెదిరింపు అని తేల్చారు. అనంతరం ఫోన్ నంబర్ ఆధారంగా గంటల వ్యవధిలోనే పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. నకిలీ బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిని నాగ్‌పుర్ తులసి బాగ్ రోడ్‌లోని మద్యం దుకాణంలో పనిచేసే ఉమేష్ విష్ణు రౌత్‌గా గుర్తించామన్నారు. బెదిరింపు కాల్ చేయడానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## ఆయనకు ఏమైనా కారణాలుండొచ్చు



**ఢిల్లీ:** ఓ వైపు భారత్‌ను మిత్రదేశం అంటూనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీ (నిర్వీర్యమైన ఆర్థిక వ్యవస్థ)లను మరింత దిగజార్చుకోనీయండంటూ వ్యాఖ్యానించారు. వీటిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలను రాహుల్ సమర్థించడంపై ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ..కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు మద్దతివ్వడానికి రాహుల్‌కు మరేమైనా కారణాలు ఉండొచ్చన్నారు. అయితే, రాహుల్ అభిప్రాయంపై తాను ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదన్నారు. భారత్- అమెరికా సంబంధాలపై థరూర్ మాట్లాడుతూ.. వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా వాషింగ్టన్ న్యూఢిల్లీకి చాలా ముఖ్యమైందన్నారు. ఎందుకంటే భారత్ నుంచి అమెరికాకు దాదాపు 90 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అవుతున్నాయన్నారు. ఇరుదేశాల మధ్య సముచిత వాణిజ్య ఒప్పందం కుదిరేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా ఇటీవల థరూర్‌కు కాంగ్రెస్ పార్టీకి మధ్య అభిప్రాయభేదాలు తెరపైకి వస్తున్నాయి. ఆయన వ్యవహార శైలిపై సొంత పార్టీలో అసంతృప్తి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాహుల్‌పై థరూర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత నుంచి దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు పెనాల్టీలు విధించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్యం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. ఇరు దేశాలు ఆర్థికవ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఆయన వ్యాఖ్యలను సమర్థించారు. దీనిపై భారత ప్రధాని మోదీ ఘాటుగా స్పందించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందన్నారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు.

## మూడో రోజుకు చేరిన ఆపరేషన్ అఖల్



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాదుల అంతుచూసేందుకునే భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ అఖల్ మూడో రోజుకు చేరింది. ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు ఆరుగురు ముష్కరులు హతమయ్యారు. ఓ జవాన్ గాయపడ్డారు. ఆపరేషన్ అఖల్ శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. కుల్గాం జిల్లాలోని అఖల్ అటవీ ప్రాంతంలో టెర్రరిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు ఆగస్టు 1న గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య శనివారం రోజంతా కాల్పులు కొనసాగాయాయి. ఈ సందర్భంగా ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. మరోవైపు ముష్కరుల కాల్పుల్లో సీఆర్‌పీఎఫ్ జవాన్ గాయపడ్డారు. మృతులు ఉగ్రవాదులు నిషేధిత లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందినవారని అధికారులు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి టీఆర్‌ఎఫ్ బాధ్యత వహించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించారు.

## మాలేగావ్ పేలుళ్లు కాంగ్రెస్ కుట్ర
## మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్

**ఇంటర్నెట్‌డెస్క్:** మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన భాజపా మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ ఆదివారం భోపాల్ చేరుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 2008 మాలేగావ్ పేలుళ్లు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రగా అభివర్ణించారు. పార్టీ ఓటు బ్యాంకును సంతృప్తి పరచడానికి, ఈ కేసులో భాజపాను ఇరికించడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఈ కేసును దేశద్రోహం కింద విచారించాలని డిమాండ్ చేశారు. ఆనాటి పేలుళ్లకు భాజపాను కారణంగా చూపాలని ప్రయత్నాలు చేసిన వారికి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని అన్నారు. కాంగ్రెస్‌వి మతతత్వ రాజకీయాలని.. ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసుల్లో ఇరికించి.. జైళ్లలో హింసించేవారని ఆరోపించారు. మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన అనంతరం శనివారం ప్రజ్ఞా ఠాకూర్ మాట్లాడుతూ.. కేసు విచారణ సమయంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్లు చెప్పాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆమె ఆరోపించారు. అయితే అవన్నీ అబద్ధాలు కావడంతో తాను ఏమీ చెప్పలేదన్నారు.

# బల్లికురవ గ్రానైట్ క్వారీలో ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్వారీ ప్రమాదాలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఈ ఘటనపై విచారణ జరపాలి: సీఎం చంద్రబాబు**

బల్లికురవ క్వారీ ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో జరిగిన ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో పాటు మరి కొంత మంది కార్మికులు తీవ్రంగా గాయపడిన ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్వారీలో పనులు చేస్తున్న కార్మికులపై రాళ్లు పడటంతో ఆరుగురు కార్మికులు మృతి చెందారని అన్నారు. ప్రమాదంలో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంపై సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై అధికారులతో సీఎం మాట్లాడారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఈ ఘటనపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

**ఈ ఘటన తీవ్రంగా కలచివేసింది: మంత్రి నారా లోకేష్**

బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలవడం తనను తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రమాదంలో రోజువారీ కూలీలు మృతిచెందడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యసాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి నారా లోకేష్ తెలియజేశారు.

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: మంత్రి కొలుసు పార్థసారథి**

బల్లికురవ క్వారీ ప్రమాదంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ ద్వారా మాట్లాడారు. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలను ఏపీ ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలంటూ కలెక్టర్‌కు సూచించామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు.

**క్వారీ ప్రమాదంపై మంత్రుల దిగ్భ్రాంతి**

బాపట్ల జిల్లాలో గ్రానైట్ క్వారీ ప్రమాదంపై మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో రాయిపడి ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై మంత్రులు సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమార్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మంత్రులు సానుభూతి తెలిపారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

**బాధ్యులపై కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర..**

బల్లికురవ క్వారీ ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో ఆరుగురు కార్మికులు మృతి చెందడం బాధాకరమని ఆవేదన చెందారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, ప్రమాదంపై తక్షణమే విచారణ జరిపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# భయం, ఫ్రస్టేషన్‌తోనే దిగజారి మాట్లాడుతున్నారు

-మొదటిపేజీ తరువాయి

భయం బయట పడుతోందని ఎద్దేవా చేశారు. తాను ముగ్గురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేశానని.. జగన్ లాంటి రాజకీయం ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. ఆదివారం అమరావతి వేదికగా మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. గతంలో గెలిచినా, ఓడినా నాయకులు ప్రజా సమస్యలపై హుందాగా మాట్లాడేవారని.. వారు వ్యక్తిగత దూషణలను ప్రోత్సహించేవారు కాదని స్పష్టం చేశారు మంత్రి కొలుసు పార్థసారథి. జగన్ ఇందుకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి మండి పడ్డారు. జగన్ తన వ్యాఖ్యల ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. రౌడీలు, గంజాయి స్మగ్లర్లు, బెట్టింగ్ రాయుళ్ల ఇళ్లకు జగన్ వెళ్లడం పరామర్శా? ఎలా అవుతోందని నిలదీశారు. ఇలాంటి పరామర్శలు జగన్ చేయడం అంటే వైసీపీ ఉనికిలో ఉందని




చెప్పుకోవడానికే కదా? అని ప్రశ్నించారు. ప్రతివర్గాన్ని నిలబెట్టేలా కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని.. అందుకే రాజకీయ మనుగడకోసం జగన్ చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు మంత్రి కొలుసు పార్థసారథి. గతంలో కంటే రెట్టింపు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం అందజేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తమ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలే జగన్‌లో ఫ్రస్టేషన్‌కు కారణం కావచ్చని చెప్పుకొచ్చారు. ప్రజలను డైవర్ట్ చేసేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌తో జగన్ గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. ఈ నెలతో రూ.40 వేల కోట్లు కేవలం పింఛన్లపై తమ ప్రభుత్వం ఖర్చు చేసిందని వెల్లడించారు. 204 అన్నా క్యాంటీన్లు తెరిచామని, అన్నదాతల అకౌంట్లలో రూ.3,200 కోట్లు జమ చేశామని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఇప్పటి వరకు 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం, ఉచిత ఇసుకతో నిర్మాణ రంగాన్ని నిలబెట్టామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# విష్ణుకుమార్ రాజు వ్యూహాత్మక మౌనం

**విశాఖపట్టణం :** ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు.. విశాఖ నార్త్ ఎమ్మెల్యేగా పొత్తుల్లో భాగంగా రెండో సారి గెలుపొందారు. మనిషి ఎప్పుడు నెమ్మదిగా సైలెంట్ గా ఉన్నట్లు కనిపిస్తారు.. నోరు తెరిస్తే చాలు తనలో ఉన్న ఫైర్ ఒక్కసారిగా బయటికి వచ్చి ఎదుటి వ్యక్తికి మాటలతోనే చమటలు పట్టిస్తారు.. అలాంటి ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యే ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. సీరియస్ గా మాట్లాడటం కంటే సన్యాసం బెటర్ అంటూ వైరాగ్యంగా మాట్లాడుతున్నారంట.. అధికారం చేతిలో ఉన్నా ఏమీ చేయలేకపోతున్నామని తెగ ఇదై పోతున్నారంట.. ఇంతకీ వెటకారానికి పరాకాష్ట అయిన ఆయన మనసులో ఏముంది? ఎందుకు అధికారం కంటే సన్యాసమే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు? రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న బీజేపీ ఎమ్మె?ల్యే విష్ణుకుమార్‌రాజు. విశాఖపట్నం రాజకీయం రూటే సపరేటు.. ఇక్కడ రాజకీయాలు ఎప్పుడూ విభిన్నంగానే ఉంటాయి.. అక్కడ రాజకీయాలు ఎలా ఉంటే నాయకులు ఇంకా ఎలా ఉంటారో అర్థం చేసుకోవచ్చు.. రాజకీయాలకే రాజకీయాన్ని నేర్పే విశాఖ నార్త్ ఎమ్మెల్యే బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఒంటరి అయిపోయినట్లు ఫీల్ అవుతున్నారంట ఇప్పుడు.. విశాఖ నార్త్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న ఆయన గత కొంతకాలంగా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. వేదిక ఏదైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తనలో ఉన్న ఫైర్ ని పక్కన పెట్టేసి సైలెంట్‌గా గడిపేస్తున్నారు. రాజకీయ నాయకుడిగా బ్రహ్మాండమైన ఎమ్మెల్యే పదవి చేతిలో ఉంది.. అధికారం ఉంది కాబట్టి నియోజకవర్గంతో పాటు ప్రభుత్వంలోనూ చక్రం తిప్పొచ్చు.. కానీ విష్ణుకుమార్ రాజు అసలు అధికారమే లేదు అన్నట్లు వైరాగ్యంతో మాట్లాడుతూ కాషాయ పార్టీలోనూ, కూటమి ప్రభుత్వంలో ఉండడం కంటే కాషాయం కట్టేసి సన్యాసిగా మారిపోవడం బెటర్ అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారంట. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు. ప్రస్తుత ఏపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామి.. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి కలిసి పోటీ చేసినట్లే 2024 ఎన్నికల్లో కూడా జనసేనతో కలిసి పోటీ చేయడంతో ప్రభుత్వంలో భాగస్వాములు అయ్యారు బిజెపి ఎమ్మెల్యేలు.. 2014 ఎన్నికల్లో కూటమితో జట్టు కట్టిన సమయంలో విశాఖ నార్త్ నియోజకవర్గం నుంచి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా గెలిచారు.. తర్వాత కూటమి నుండి చంద్రబాబు బయటికి వచ్చేయడంతో పదవి ఉన్న ప్రయోజనం లేకుండా పోయింది విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకి .. 2019 ఎన్నికల్లో విష్ణుకుమార్ పొత్తులు లేకుండా బీజేపీ నుంచి పోటీ చేసినా విశాఖ నార్త్ నుంచి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చేతిలో పరాజయం పాలయ్యారు.. అధికారం ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి అనే ధోరణి. 2024 ఎన్నికల్లో మళ్లీ కూటమితో జతకట్టడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేగా విష్ణుకుమార్ రాజు అధికారాన్ని నిలబెట్టుకున్నారు.. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుండి అధికారం ఉండి ఏమి లాభం పవర్ చూపించలేనప్పుడు.. అధికారం ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అనే ధోరణి విష్ణు కుమార్ రాజులో స్పష్టంగా కనిపిస్తుందంట.. 2019 ఎన్నికల నాటి నుండి ఇప్పటి వరకు విశాఖ నార్త్ నియోజకవర్గం వైసీపీ నాయకుడిగా కొనసాగుతున్న కేకే రాజు



మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు ప్రస్తుత ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు.. నిన్న మొన్నటి వరకు కేకే రాజు విశాఖ నార్త్ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా మాత్రమే కొనసాగారు.. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఆ పార్టీలో ప్రమోషన్ పొంది ఇంకో మెట్టు ఎక్కారు.. 2019 ఎన్నికల తర్వాత దూకుడు పెంచిన కేకే రాజుని మళ్లీ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా చేయడంతో కట్టడి చేయాల్సింది పోయి, అధికార కూటమిలోని ఇతర నాయకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మండిపోతున్నట్లు కనిపిస్తుంది.. కేకే రాజును కట్టడి చేయలేని ఈ పదవి అధికారం ఎందుకు? దీనికంటే కాషాయం తీసుకుని రాజకీయ సన్యాసం తీసుకోవడమే బెటర్ అనే ధోరణిలో బహిరంగ వేదికలపైనే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు విశాఖ నార్త్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు తర్వాత భీమిలికి షిఫ్ట్ అయి విశాఖ నార్త్‌ను గాలికొదిలేశారు.. ఎమ్మెల్యేగా గెలవకపోలేయినా విశాఖ నార్త్ నియోజకవర్గం అనధికార ఎమ్మెల్యేగా కేకే రాజు నియోజకవర్గంలో తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజా సమస్యలను చూస్తూ నియోజకవర్గంలో తన బలమైన ముద్ర వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.. అప్పట్లో విశాఖ ఎయిర్‌పోర్టులో చంద్రబాబుని అడ్డుకున్న రాజు. కేకే రాజు ప్రస్తుతం అనధికారిక ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రాజు వైసిపి అధికారంలో ఉన్న సమయంలోనే విశాఖ పర్యటనకు వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబును విశాఖ ఎయిర్పోర్టులో అడ్డుకున్నారు? ఆ ఆందోళనకు నాయకత్వం వహించింది విశాఖ నార్త్ వైసీపీ నాయకుడు కేకే రాజు.. అంతేకాదు 2022లో విశాఖ వచ్చిన పవన్ కళ్యాణ్ ని సైతం వైసీపీ నాయకులు అడ్డుకున్నారు.. ఆ ఆందోళనకు ముందుండి నాయకత్వం వహించింది మళ్లీ కేకే రాజునే.. ఒక మాజీ ముఖ్యమంత్రిని మరో పార్టీ అధ్యక్షుడిని రెండుసార్లు విశాఖలో అడ్డుకుని అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఒక పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ప్రమోషన్ తో దూసుకుపోతూ ముందుకు వెళ్తున్న కేకే రాజు మీద ఎందుకు కేసులు పెట్టి అరెస్టు చేయడం లేదని బహిరంగంగానే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు..

రెండు పార్టీల అధినేతలను అడ్డుకున్న కేసులు ఉన్నా కూడా ఎందుకు ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ ఫీల్ అయిపోతున్నట్లు తెలుస్తుంది. కేకే రాజుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విష్ణుకుమార్. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ వేదికలపైన, పార్టీ వేదికల పైన విష్ణుకుమార్ రాజు ఓపెన్ అయిపోతూ కేకే రాజు మీద తీవ్రమైన విమర్శలు గుప్పిస్తున్నారు.. ప్రస్తుతం కూటమికి చెందిన ఇద్దరు అతిరథులకు గతంలో విశాఖ వచ్చినప్పుడు ఇబ్బంది పెట్టడానికి నాయకత్వం వహించిన కేకే రాజును అలా ఎందుకు వదిలేసారంటూ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ మధన పడిపోతున్నట్లు తెలుస్తుంది.. ముఖ్యంగా వైసిపి అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో పాటు ఇబ్బంది పడిన వారిలో ప్రస్తుత హోంమంత్రి అనిత కూడా ఉన్నారు? ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోం మంత్రి ముగ్గురు కూడా అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనుకుంటూ ఉంటే.. ఇంకా రాజకీయాల్లో అధికారం ఎందుకు అంటూ సన్నిహితులు దగ్గర విష్ణుకుమార్ రాజు వాపోతున్నారంట. విశాఖ నార్త్‌లో తనకు ఇబ్బందులు తప్పవని రాజు ఆందోళన. విశాఖ నార్త్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్నప్పుడే అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని, ఇప్పటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను అడ్డుకున్న కేకే రాజు 2024 ఎన్నికల తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నియమించడంతో కేకే రాజు పరపతి, దూకుడు పెరిగితే భవిష్యత్తులో విశాఖ నార్త్ నియోజకవర్గ నుండి ఆయనకు ఎదురు లేకుండా పోతుందని, అప్పుడు తనకు ఇబ్బందులు తప్పవని విష్ణుకుమార్ భావిస్తున్నారంట.. అంతుకే కూటమి భాగస్వామ్యపార్టీలు కేకే రాజును టార్గెట్ చేసి ఇబ్బంది పెట్టాలని డిమాండ్ చేస్తున్నారంట.. ముఖ్యంగా విశాఖ నార్త్ నియోజకవర్గం నుండి తనకు ఎదురు లేకుండా చూసుకోవాలంటే రాజకీయంగా బలంగా ఉన్న వైసిపి నాయకుడు కేకే రాజుని కట్టడి చేస్తే తప్ప భవిష్యత్తు ఉండదని ఆయన భావిస్తున్నారంట.. కేకే రాజు అరెస్ట్‌ని టార్గెట్‌గా పెట్టుకున్న విష్ణుకుమార్ రాజు. ఇప్పటికే లిక్కర్ కేసు తో పాటు ఇతర కేసుల్లో వైసిపి నాయకులను అరెస్టులు చేసి జైలుకు పంపిస్తున్న కూటమి ప్రభుత్వం ఎందుకు కేకే రాజు విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుంది అని సన్నిహితుల దగ్గర విష్ణుకుమార్ రాజు అంటున్నట్లు సమాచారం.. కేకే రాజు మీద ఉన్న అసంతృప్తిని బాహాటంగానే బయటపెడుతున్న విష్ణుకుమార్ రాజు ఆయన్ని అరెస్టు చేసేంతవరకు ఊరుకునేలాగా లేరు అని లోకల్ నాయకులు మాట్లాడుకుంటున్నారు.. కేకే రాజు విషయంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కాని.. అధికారం ఉండి ఏం ప్రయోజనం అధికారం కంటే కాషాయం కట్టి సన్యాసుల్లో కలిసిపోవడం బెటర్ అన్నట్లు విశాఖ నార్త్ బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భావిస్తున్నారంట..

## అన్నీ గుర్తు పెట్టుకుంటాం



**బాపట్ల:** రేపల్లె ఆసుపత్రిలో వైఎస్సార్‌సీపీ నేత వరికూటి అశోక్‌బాబు దీక్ష కొనసాగుతోంది. ఆయన్ను ఆదివారం.. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు పరామర్శించారు. అనంతరం అంబటి మీడియాతో మాట్లాడుతూ.. అశోక్ బాబు ఆరోగ్య పరిస్థితి ఇబ్బందికరంగా మారిందన్నారు. "రైతుల సమస్య పరిష్కారం అయ్యే వరకు నిరాహార దీక్ష విరమించనని అశోక్ బాబు అంటున్నారు. మూడు రోజుల నుంచి పచ్చి మంచినీళ్లు కూడా ముట్టకుండా దీక్ష చేస్తున్నారు" అని అంబటి రాంబాబు చెప్పారు. "వేమూరు నియోజకవర్గంలో రైతులంతా కలిసి కాలువలో గుర్రపు డెక్కతో తమ పడుతున్న ఇబ్బందిని అశోక్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. ఆయన కాలువలో గుర్రపు డెక్క తొలగించాలంటూ రెండు రోజులు పాటు అక్కడే దీక్ష చేశారు. అధికారులు స్పందించట్లేదు. కనీసం కాలువల్లో గుర్రపు డెక్క కూడా తీయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది. కాలువలో గుర్రపు డెక్క ప్రభుత్వం తొలగించాలి. ప్రభుత్వానికి చేతకాకపోతే గుర్రపు డెక్క తొలగించడానికి రైతులకు అవకాశం ఇవ్వాలి" అని అంబటి రాంబాబు అన్నారు. రేపల్లె టౌన్ సీఐ మల్లికార్జున రావు.. అశోక్‌బాబు పట్ల అమానుషంగా ప్రవర్తించాడు. అశోక్‌బాబు పట్ల అత్యంత దారుణంగా వ్యవహరించాడు. అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడిన అధికారులను కచ్చితంగా మేము గుర్తుపెట్టుకుంటాం" అని అంబటి రాంబాబు హెచ్చరించారు.

## పెట్టుబడులపై జగన్ అండ్ కోవి అసత్య ప్రచారం..



**తిరుపతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో వచ్చిన పెట్టుబడులపై జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులపైన సాక్షి ఛానల్‌లోనే చర్చ పెడితే చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. ఇవాళ(ఆదివారం) తిరుపతిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. తిరుపతిలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.2.5లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని, ప్రైవేట్ పరంగా రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఇలా పెట్టుబడులు పెడుతున్న సంస్థలకు తాము మళ్లీ ఏపీలో అధికారంలోకి వచ్చేస్తామని జగన్ అండ్ కో మెయిల్స్ చేయటం రాష్ట్రాన్ని దెబ్బతీయటానికి కాదా? అని ప్రశ్నించారు. ఏపీ మద్యం స్కాంలో ఎప్పుడు చూసినా జగన్ పక్కనే ఉన్న నేతలకు సంబంధించిన కోట్ల రూపాయలు బయటపడుతున్నాయని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన స్కాముల్లో ఆ పార్టీ నేతలు, అనుచరులు దొరికినప్పుడు సంబంధం లేదని అంటున్నారని... కోర్టుల్లో ఏడ్చి, బయటకు వచ్చిన తర్వాత అరుస్తున్నారని.. అద్భుతంగా నటిస్తున్నారని ఎద్దేవా చేశారు మంత్రి సత్యకుమార్ యాదవ్. జగన్ కూడా జైలుకు వెళ్లాల్సి వస్తోందని తెలిసే... సానుభూతి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. సొంత ఎంపీనే పోలీసులతో కొట్టించి, వీడియో కాల్‌లో చూసి జగన్ పైశాచిక ఆనందం పొందారని ధ్వజమెత్తారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలకు జగన్ రావాలని... వారి పార్టీ నేతలు లాగా తాము అవహేళనగా మాట్లాడమని తెలిపారు. రప్పా రప్పా భాష మాట్లాడమని చెప్పుకొచ్చారు. జగన్ నిర్భయంగా అసెంబ్లీకి రావాలని.. అక్కడ నిజాలు చెప్పాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు, పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కూటమి ప్రభుత్వంలో ఇస్తున్న వాటిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్ర వెలుగులు.

-మొదటిపేజీ తరువాయి



ప్రయాణ ఖర్చు కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఇక భోగాపురం విమానాశ్రయం పనులు వేగంగా పూర్తి కావస్తుండటంతో ఆచుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి... అక్కడ భూములు కొనుగోలు చేయలేని పరిస్థితి. అనేక రియల్ ఎస్టేట్ సంస్థలు వెలిశాయి. వెంచర్లు వేయడంతో చకచక అమ్ముడుపోయాయి. దీంతో పాటు తే భోగాపురం విమానాశ్రయం రాకతో చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఏపీ స్కూబా డైవింగ్ సంస్థకు చింతపల్లి తీరంలో టూరిజం కాటేజీలను కేటాయించారు. ఈ మేరకు కాటేజీల పునర్నిర్మాణం జరుగుతోంది.నాలుగున్నర ఎకరాల్లో దీనిని చేపట్టారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక శాఖకు 80 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ 80 ఎకరాల భూమిలో.. ఒబెరాయ్ సంస్థకు 40 ఎకరాలు.. మై కేర్ సంస్థకు 40 ఎకరాలు చొప్పున ఇచ్చారు. వీటికి తోడుగా ఫైవ్ స్టార్ హోటల్స్ కూడా రానున్నాయి. భోగాపురం, భీమిలి మండలాల్లో ఏర్పాటు అవుతున్నాయి. జీఎంఆర్ సంస్థ 500 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఆనుకుని ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించనుంది.వంద కోట్ల రూపాయలతో ఓ ప్రైవేట్ బీచ్ ఫ్రంట్ రిసార్ట్ నిర్మాణం కూడా మొదలైంది. దాదాపుగా రూ.150 కోట్లతో ఎయిర్‌పోర్ట్ దగ్గర కన్వెన్షన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. ఇప్పటికే తాజ్ హోటల్‌ను భీమిలి మండలంలో నిర్మించాలని నిర్ణయించడంతో ఇక ఇక్కడ అభివద్ధిని ఆపడంఎవరి తరమూ కాదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఒకవైపు 16వ జాతీయ రహదారి ఉండటం, మరోవైపు అందమైన, అందర్ని ఆకట్టుకునే సముద్రతీరం కూడా ఉండటంతో అదనపు ఆకర్షణగా మారనుంది. వీఎంఆర్‌డీఏతో పాటు ప్రభుత్వ శాఖలు ప్రయాణికులు సులువుగా చేరుకోవడానికి వీలుగా పదిహేను లింక్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. విశాఖపట్నం తీర రోడ్డును కూడా ఆరు వరుసలుగా విస్తరించాలని భావిస్తున్నారు.దీంతో పాటు భోగాపురం విమానాశ్రయం దగ్గర వంద ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది ప్రభుత్వం. భోగాపురంతో పాటుగా ఆనందపురం, భీమిలి, పూసపాటిరేగ, తగరపువలస వంటి ప్రాంతాల్లో టౌన్‌షిప్‌ల నిర్మాణానికి రియల్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందడనడంలో అతిశయోక్తి లేదు.


## సంపాదకీయం

# సుంకాలు... శాపనార్థాలు!

రాక తప్పదనుకుంటున్న ముప్పు ముంగిట్లోకొచ్చింది. అమెరికా అధ్యక్షపీఠం అధిష్ఠించింది మొదలు నిలకడలేనితనంతో, పొంతనలేని వ్యాఖ్యలతో మిత్రుల్ని, వ్యతిరేకుల్ని కూడా సమానంగా ఇరకాటంలో పడేస్తున్న డోనాల్డ్ ట్రంప్... గతంలో హెచ్చరించినట్టే సుంకాల మోత మోగించారు. శుక్రవారం నుంచి భారత్ నుంచి వచ్చే సరుకులపై 25 శాతం సుంకాలు విధిస్తామని, ఇవిగాక రష్యా నుంచి ముడిచమురు, రక్షణ సామగ్రి కొంటున్నందుకు అదనంగా జరి మానా ఉంటుందని ప్రకటించారు. అది ఎంత శాతమో చెప్పకపోయినా రష్యాతో వాణిజ్యం సాగించే భారత్, చైనాలపై 500 శాతం వరకూ అదనపు సుంకాలుంటాయని ఆయన లోగడ ప్రకటించారు. కనుక ఈ సుంకాల కన్నా జరిమానా వాటాయే ఎక్కువుంటుందని అంచనా వేయొచ్చు. తన ఆదేశాలను ఔదలదాల్చనందుకు మన ఆర్థిక వ్యవస్థను 'మృత ఆర్థిక వ్యవస్థ'గా దూషించారు. అనాల్సిన వన్నీ అన్నాక 'ఇంకా భారత్‌తో చర్చలు జరుగుతున్నాయి. ఏం జరుగుతుందో చూద్దాం' అని ముక్తాయించారు. ఆయన హుకుం అమలైతే వస్త్రాలు, రొయ్యలు, ఆభర ణాలు, వజ్రాలు, తోలు ఉత్పత్తులు వగైరాలపై తీవ్ర ప్రభావం పడుతుందనీ, ఆ రంగాల్లో ఉపాధి దెబ్బతింటుందనీ నిపుణుల అంచనా. ఈ రంగాల్లో 8,700 కోట్ల డాలర్ల విలువైన ఎగుమతులుంటున్నాయి. ఈ ఏడాది జీడీపీ 6.5 శాతానికి మించి వుండొచ్చని అంచనాలున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో అది బాగా తగ్గవచ్చంటున్నారు. ట్రంప్‌కు దౌత్య మర్యాదల సంగతి అటుంచి వ్యక్తిగా ఎలా మెలగాలో కూడా తెలియదు. బహిరంగ బెదిరింపులకు దిగటం, అన్యాయమని అందరికీ తెలిసేలా ప్రవర్తించటం ఆయన నైజం. బ్రెజిల్ సంగతే తీసుకుంటే అక్కడ ఆ మధ్య అధికారం కోల్పోయిన బోల్సొనారో ఆయనకు ఇష్టుడు. కనుక అతనిపైవున్న నేరారోపణలు ఉపసంహరించి వదిలేయమని తాఖీదు పంపారు. అంగీకరించనందుకు అదనపు సుంకాలు విధించారు. దేశాలకు సార్వభౌమత్వం ఉంటుందనీ, దానికి లోబడి సంబంధాలు నెరపాలనీ ఆయన భావించరు. వాణిజ్య ఒప్పందాలు సాకారం కావాలంటే వాటిని కుదుర్చుకోదల్చుకున్న రెండు పక్షాలకూ పరస్పర విశ్వాసం, నమ్మకం ఉండాలి. ఓపిగ్గా చర్చించాలి. బ్రిటన్‌తో మనకు ఇటీవల కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమే ఇందుకు ఉదాహరణ. దాదాపు మూడేళ్లపాటు ఆ ఒప్పందంపై చర్చలు సాగాయి. ఒప్పందం అన్నాక ఇచ్చిపుచ్చుకోవడాలుంటాయి. 'మేం పుచ్చుకుంటాం... ఇవ్వం' అంటున్నారు. 'మాతో ఒప్పందానికి భారత్ సుముఖంగా వుంది... ఇక సంతకాలే తరువాయి' అంటూ చాన్నాళ్ల క్రితమే మన ప్రభుత్వం తరఫున తానే ప్రకటించారు. ట్రంప్ ఆగ్రహావేశాలకు వేరే కారణాలున్నాయి. మన సాగు, పాడి రంగాలను పరిరక్షించేందుకు అమెరికా నుంచి వచ్చే ఆ ఉత్పత్తులపై మన దేశం అధిక సుంకాలు విధిస్తోంది. ఇందులో సహేతుకత ఉంది. అమెరికాలో ఆ రంగాలకు భారీ సబ్సిడీలుంటాయి. దాంతో తమ ఉత్పత్తుల్ని వేరే దేశాల్లో కారుచౌకగా అమ్ముకోవటానికి వీలుంటుంది. అమెరికాతో పోలిస్తే మన సబ్సిడీలు చాలా తక్కువ. అవి రైతులకు లాభదాయకం కాకపోగా, ఆ రెండు రంగాల్లోనూ వ్యయం విపరీ తంగా పెరిగింది. రైతులు అధిక వడ్డీకి బయట అప్పులు చే యాల్సి వస్తోంది. తీరా గిట్టుబాటు ధర లభించక, అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ట్రంప్ ఒత్తిడి చేస్తున్నట్టు అధిక సుంకాలు తొలగిస్తే ఈ సంక్షోభం మరింత పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆసరాగా ఉన్న ఆ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. నిజానికి ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చేరినప్పుడే మన పాలకులు నిక్కచ్చిగా ఉండాల్సింది. కానీ దాటవేత ధోరణి ప్రదర్శించారు. రష్యాతో వాణిజ్యంపైనా ఇంతే. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలన్నట్టు ఉంటే వేరుగా ఉండేది. కానీ మన దేశం వారి ఆదేశాలు పాటించింది. 2009%-%13 మధ్య మన ఆయుధ కొనుగోళ్లలో రష్యా వాటా 76 శాతం. అదిప్పుడు 36 శాతానికి పడిపోయింది. దీన్ని ఆపేయాలని, తన ఎఫ్%-%35 యుద్ధ విమానాలు, ఎంక్యూ%-%9బి డ్రోన్లు, పీ%-%81 సాగర ప్రాంత గస్తీ విమానాలు కొనితీరాలని అమెరికా ఒత్తిడి తెస్తోంది. నిజానికి భారత్‌కు ఆయుధ అమ్మకాలపై 1960 ప్రాంతాల్లో అమెరికా నిషేధం విధించబట్టే రష్యాపై ఆధారపడటం పెరిగింది. ముడి చమురు విషయానికొస్తే మొన్న ఫిబ్రవరికి రష్యా నుంచి కొనుగోళ్లు 25 శాతం మేర పడిపోయాయి. అదే సమయంలో అమెరికా నుంచి కొనుగోళ్లు వంద శాతం పెరిగాయి. తన అంధభక్త గణాన్ని సంతృప్తిపరచటం కోసం, ఓటుబ్యాంకు పెంచుకోవటం కోసం ట్రంప్ దశాబ్దాల తరబడి ఎంతో ఓపిగ్గా నిర్మించుకుంటూ వచ్చిన ఇరు దేశాల సంబంధాలపైనా గొడ్డలి వేటు వేశారు. దీని పర్యవ సానాలు మనపై ఉన్నట్టే, అమెరికాపైనా ఉంటాయి. ఆయన ధోరణి మారకపోతే మన ఆర్థిక వ్యవస్థ మాటేమోగానీ... అమెరికా ఆర్థిక వ్యవస్థ 'మృతప్రాయం' కావటం ఖాయం.

# సహస్ర వృత్తుల సమస్త చిత్రం



తలచుకోగానే ఎవరైనా కళ్లబడితే వారికి 'నిండు నూరేళ్ళు' అంటాం. అట్లా కాపు రాజయ్యకి నిండు ఆయుర్దాయం నేటికి నిండినదేమీ కాదు, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనే వారి యాది సంపూర్ణం. శతాయువు మాత్రమే కాదు, వారు అనునిత్యం చిరంజీవి. అయితే ఇక ముందు వారి మరో అంకం సాగనుంది. అదే ఈ వ్యాసం సారాంశం. ఎవరైతే తమ గడుల్లో బలవంతంగా బతుకమ్మ ఆడించారో వారే బతుకమ్మ ఆడే స్థితి తెలంగాణ ఉద్యమం తేనే తెచ్చింది. వాళ్ళ మెడలు వంచి బతుకమ్మను, బోనాలను నెత్తిమీద పెట్టుకునేలా చేయనే చేసింది. అంతేకాదు, సకల జనుల సమిష్టి చేతనలోకి మన సాంస్కృతిక ఆనవాళ్ళు బలీయమై, ఉద్యమ ?సోయిలోకి వచ్చేసరికి మళ్ళీ సజీవ స్మృతిలోకి వచ్చి చేరిన రెండే రెండు బొమ్మలు, రాజయ్య గీసినవే. ఒకటి%-% సద్దుల బతుకమ్మ, రెండు%-% బోనాలు, ఈ రెండు బొమ్మలు రాష్ట్ర పండుగలుగా అయ్యేనాటికి ఎంతో ముందు, అనేక దశాబ్దాల క్రితమే వారు ఆ ఉత్సవాలను అపురూపంగా పదిలపరిచారు. చిత్రమేమిటంటే, 'ఫక్తు రాజకీయాల దశ' పోయి 'ప్రజా పాలన' అని మూడో దఫా ప్రభుత్వం వచ్చేనాటికి తెలంగాణ తల్లి చేతుల్లో బతుకమ్మ మాయం అయి ఉండొచ్చు గాక. కానీ, ఆయన చేసిన పని అంతకుముందే పరిసమాప్తి అయింది. అవును, వారు చిత్రించి పెట్టిన ఆ రెండు బొమ్మలు చేయవలసిన పని చేశాయి. ఇప్పుడు మిగితావి కూడా బయలుపడతాయి. అదే శత జయంతి ఆన. హైదరాబాద్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కాపు రాజయ్య శత జయంతి ఉత్సవ సందర్భంగా కళా ప్రదర్శన ప్రారంభం. ఆగస్టు పది వరకూ ఉంటుంది. ఈ ప్రదర్శనలో బహుశా అనేక చిత్రాలు నూతన అంకురానికి ప్రేరేపణ ఇస్తాయనే నమ్ముతాను నేను. అవును, రాజయ్య సబ్బండ వర్ణాల చిత్రకారులు. వారు పండుగలు, పబ్బాలను మాత్రమే చిత్రించలేదు. నేడు బీసీ కుల గణన ద్వారా మొదటిసారిగా దేశవ్యాప్తంగా మెజారిటీ ప్రజగణన జరిగే తరుణం ఆసన్నమయ్యే సరికి వారు అసలైన ఉత్సవ రథాన్ని మన ముందుకు చేర్చనే చేర్చారు. ఆయన తీరొక్క కులాన్ని, వారి వ్యావృత్తులతో కూడి, కడు సుందరంగా ఎప్పుడో చిత్రించి ఉన్నారు. ఇకముందు వారి అన్ని చిత్రాలూ ఊరేగక మానవు. వెలికి తీయవలసిన సందర్భం ఇది. ఒక్క మాటలో భారతదేశ చిత్రకళా మండలంలోకి ఒకనాడు పరిపుష్టంగా తులతూగిన తెలంగాణ గ్రామాన్ని, అందలి మెజారిటీ కుల సముదాయాలను కాపు రాజయ్య ప్రతిక్షేపించి చూపినంత ఘనంగా మరొకరు చేయలేదు. వారు సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలను ఉపరితల మానకంగా వేయలేదు. ఆయా వృత్తిదారులను వారి పనిపాటలే రక్తమాంసాలతో తమవైన అచ్చట్లు ముచ్చట్లతో తమవైన అలంకారాలతో ఒక కోలాటంగా చిత్రించి పెట్టారు. నేడు వాటిని చూడటం అంటే వాంఛితంగా నైరూప్యం చేసిన మెజారిటీ ప్రజల గ్రామీణ జీవన ఉత్సవాన్ని తిరిగి వాస్తవికంగా దర్శించడమే. అదే ఇప్పటి కవి సమయం లేదా చిత్రకళా పునరుజ్జీవన సందర్భం. అనేకులకు వారి బతుకమ్మ, బోనాలతో పాటు రాజయ్య గీసిన రాధాకృష్ణుల చిత్రం తెలుసు. చాలామందికి తాటి చెట్టు ఎక్కుతున్న గౌడ్ తాలూకు 'రిస్కీ లైఫ్' తెలుసు. కానీ, వారి కాన్వాసు పెద్దది. అందులో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, బెస్త, స్వర్ణకారి, మేదరి, పద్మశాలీ, వడ్డెరలు, నకాషీలే కాదు, యాదవులు, దూదేకులు, రజకులు ఎందరో ఉన్నారు. పరమాత్మ, జీవాత్మలతో సహా ఇంకా ఎన్నో చిత్రించారు. నిజానికి వారు సహస్ర వృత్తుల సమస్త చిహ్నంగా చూపింది 'కళ'ను. అవును. కళే ఒక్కో కులానికి ఉన్న బహుజన ప్రజల అసలైన విద్యా ఉద్యోగ ఔపాధిక సంస్కృతి అని, అదే స్వరాజ్యం అని ఆయన చిత్రించారు. అదే రాజయ్య రాజరికం. నిజానికి బహుజన సమాజాన్ని, ఒక్కో సముదాయంగా తరతరాలుగా వారు చేపట్టి అభివృద్ధి చేసిన పనులను 'వృత్తులు' అనే చాలా మంది భావించారు. వాటిని 'హస్తకళలు' అనే మాట్లాడారు. కానీ రాజయ్య తన లలిత కళలో ఒక్కో కులాన్ని గొప్ప జీవకళగా అభివ్యక్తం చేసి చూపారు. ఒకరి చేతుల్లో ఒకరు చేయుంచి ఊరు ఉమ్మడిగా సకల కులాల సమ్మేళనంగా, తీరొక్క మనుషుల సమిష్టి జీవన గ్రామంగా ఆయన దేనికదే ఒక బొమ్మగా చిత్రించి పెట్టారు. అదే వారి 'కళా భవనం'. మరో మాటలో ఆయన గ్రామాన్ని తన జానపద చిత్తమూ చిత్రంతో పల్లకీ ఎక్కేలా చేశారు. ఆ బోయలే అందులో ఊరేగేలా చిత్రించారు. ధ్వంసం కాకముందరి గ్రామాన్ని, మనం కోల్పోయిన గ్రామ పునాదిని, అందలి నాగరికతలను వారు చూపినంత విశిష్టంగా ఇంతటి వైవిధ్యంతో దేశంలోనే మరే చిత్రకారుడూ చిత్రించలేదు. అందువల్లే రాజయ్య శత జయంతి ఉత్సవం ఒక్క తెలంగాణకు, తెలుగు రాష్టాలకు పరిమితం కారాదు, దేశంలోని బహుళ ప్రజానీకపు బతుకులకు ఈ వేడుక పునరుజ్జీవన కానుక. ఒక ఎరుక. గణన. అందుకే సరికొత్తగా అనడం, వారి కళ సహస్ర వృత్తుల సమస్త చిహ్నం అని. అది ఒకనాడు కేవలం బతుకమ్మ బొమ్మగానే కానవచ్చింది. కానీ నేడు వారి శత జయంతి సమయానికి, ఒక్కో కులానికి చెందిన వారి బొమ్మలన్నీ తీరొక్క పూల వంటి ఒక సాంస్కృతిక సమ్మేళనంగా, ఒక గణనీయమైన వైవిధ్యంగా మన ముందకు వచ్చాయని. అదే దేనికదే నిజమైన 'బతుకమ్మ'. విభిన్న పండుగగా చూడాలి. ఇక వారి ఒక్కో బొమ్మను లెక్కించి చూడాలి. అదే వారికి మనమిచ్చే ఘనమైన నీరాజనం

# ఫిరాయింపుల జాడ్యం ఆగేనా?!



చట్టాలు కాగితాలకూ... ఆదర్శాలు ఉపన్యాసాలకూ పరిమితమవుతూ రాజ్యాంగ విలువలకు గ్రహణం పడుతున్న వేళ సర్వోన్నత న్యాయస్థానం ఒక విలువైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలంటూ తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను ఆదేశించింది. అదే సమయంలో అటువంటి ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌కే ఉంటుందని తెలియజేసింది. పదో షెడ్యూల్ 6(1) పేరా చెప్తున్నదాని ప్రకారం ఇలాంటి అంశాలపై నిర్ణయం తీసుకునేటప్పుడు స్పీకర్ ఒక ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తున్నట్టేనని, అందువల్ల రాజ్యాంగ అధికరణలు 226, 227 ప్రకారం హైకోర్టులూ, 136 అధికరణ ప్రకారం సుప్రీంకోర్టూ స్పీకర్ చర్యల్ని సమీక్షించవచ్చని ధర్మాసనం చెప్పటం విశేషం. ఈ విషయంలో 122, 212 అధికరణల కింద స్పీకర్లకు రాజ్యాంగపరమైన రక్షణ ఉండబోదని కూడా తేల్చింది.

అసెంబ్లీలు మొదలుకొని పార్లమెంటు వరకూ ఫిరాయింపుల జాడ్యం ఇటీవలి కాలంలో బాగా ముదిరింది. కమ్యూనిస్టులు, వైఎస్సార్ కాంగ్రెస్ వంటి ఒకటి రెండు పక్షాలూ తప్ప ఈ జాడ్యానికి దూరంగా ఉన్న పార్టీలు అతి స్వల్పం. స్వల్ప మెజారిటీతో గద్దెకెక్కినా, సంఖ్యాబలానికి అంతో ఇంతో తక్కువున్నా ఫిరాయింపుల్ని ప్రోత్సహించటం అలవాటైపోయింది. రాజీవ్ గాంధీ ప్రధానిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 52వ రాజ్యాంగ సవరణ ద్వారా 1985లో ఫిరాయింపుల నిరోధక చట్టం అమల్లోకొచ్చింది. అయితే ఆచరణలో అది ప్రభావవంతంగా లేదని గ్రహించి 2003లో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉండగా 91వ రాజ్యాంగ సవరణ ద్వారా దాన్ని పటిష్ఠపరిచారు. చిత్రమేమంటే దేశంలో మూడొంతుల ముప్పాతిక ఫిరాయింపులకు ఈ రెండు పార్టీలే కారణం. అందుకు మణిపూర్ మొదలుకొని కర్ణాటక, మహారాష్ట్రల వరకూ ఎన్నయినా ఉదాహరణలు చూపించొచ్చు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన కేసు తెలంగాణలో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యే లకు సంబంధించింది. ఆ ఫిరాయింపుల్ని సవాలు చేసిన బీఆర్ఎస్, అధికారంలో ఉండగా తానూ అదే పని చేసింది. ఇక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ దిగజారుడు తనాన్ని ప్రోత్సహించటంలో ఆరితేరినవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయాక తెలంగాణలో తన పార్టీ తరఫున నెగ్గినవారిని పార్టీలో చేర్చుకుని మంత్రి పదవులిచ్చారని ఆవేశంతో రెచ్చిపోయి మాట్లాడిన బాబు... ఒకటి రెండు నెలలయ్యేసరికి ఏపీలో తానూ అదే పని నిస్సిగ్గుగా చేశారు. అప్పట్లో వైఎస్సార్ కాంగ్రెస్ తరఫున నెగ్గిన 23 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి వారిలో నలుగురికి మంత్రి పదవులు కట్టబెట్టారు. ఈమధ్య వైఎస్సార్ కాంగ్రె స్‌కు చెందిన రాజ్యసభ, శాసనమండలి సభ్యులు కొందరిని లోబ ర్చుకుని పార్టీకీ, చట్ట సభల సభ్యత్వానికీ రాజీనామా చేయించారు. విలువల గురించి అతిగా మాట్లాడే అలవాటున్న బీజేపీ ఇందుకు తోడ్పడటమేకాక... తానూ లాభపడింది. ఏపీ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీరాజ్ సంస్థల్లో ప్రజాస్వామ్యం ఎలా ఖూనీ అవుతున్నదో అందరూ గమనిస్తూనే ఉన్నారు. చట్టసభలను కేవలం శాసనాలు చేసే వేదికలుగా మాత్రమే పరిగణించటం సరికాదు. అయిదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో ప్రజలిచ్చే తీర్పు, వారి ఆకాంక్షలు ఆ చట్టసభల పనితీరులో ప్రతిఫలించాలి. ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శప్రాయులుగా ఉండాలి. అధికారం వచ్చింది మొదలు ప్రతిపక్షాన్ని బలహీనపరచటం ఎలా, కక్ష తీర్చుకోవటం ఎలా అనే అంశాలే నిత్యకృత్యమైతే అందువల్ల అంతిమంగా ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడుతుంది. ఈ విషయంలో సభాధ్య క్షుల పాత్ర ఎంతో కీలకమైనది. వారు తటస్థంగా, సమర్థంగా వ్యవహరిస్తే చాలావరకూ ఈ జాడ్యం పోతుంది. చట్టసభల ఔన్నత్యం పెరుగుతుంది. చాలా సందర్భాల్లో వారు పాలకపక్షాలకు అనుకూలంగానే వ్యవహరిస్తున్నారు. పార్లమెంటు మొదలుకొని అసెంబ్లీల వరకూ సమా వేశాల ప్రత్యక్ష ప్రసారాలు అందుబాటులో కొచ్చాయి గనుక ఇప్పుడేదీ రహస్యం కాదు. అధ్యక్ష స్థానంలో ఉన్నవారి వ్యవహార శైలి ఎలా ఉంటున్నదో అందరూ ఆ క్షణంలోనే పసిగడుతున్నారు. సభాధ్యక్షులు తలుచుకుంటే ఫిరాయింపుల సమస్య పరిష్కారం పెద్ద కష్టం కాదు. కానీ అది సజావుగా సాగటం లేదు. 2014లో తమ పార్టీ నుంచి ఫిరాయించినవారిపై అటు లోక్‌సభ లోనూ, ఇటు అసెంబ్లీలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ ఫిర్యాదు చేస్తే రెండు చోట్లా స్పందన ఒకేలా ఉంది. ఆ చట్టసభల గడువు ముగిసే సమయానికి కూడా స్పీకర్లు నిర్ణయం ప్రకటించలేక పోయారు. ఇలాంటి పరిస్థితులు న్నప్పుడు రాజ్యాంగ న్యాయస్థానాలు కళ్ళు మూసుకుని ఉండ గలవా? ఫిరాయింపుదార్లపై చర్య తీసుకునే విషయంలో స్పీకర్లకున్న నిర్ణయాధికారాన్ని పార్లమెంటు సమీక్షిస్తే మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ ఆ చట్టంలోని లొసుగులతో అందరూ లాభపడుతున్నప్పుడు దీన్ని ఆశించటం అత్యాశేనేమో!

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు తక్షణమే ఆపండి




**బద్వేల్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆదివారం నాడు స్థానిక సిఐటియు పట్టణ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని, పెంచిన ట్రూఆఫ్ చార్జీలు,ఇందన సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 5వ తేదీన ఏ డి ఈ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విద్యుత్ ఛార్జీల పెంపు వ్యతిరేక ప్రజా ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి కే యం యు జిల్లా అధ్యక్షులు వి.వీరశేఖర్, ఏ ఐ సి సి టి యు జిల్లా కార్యదర్శి పి. చంద్రమోహన్ రాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు లు సంయుక్తంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు. ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో గత ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు , విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు . స్మార్ట్ మీటర్లు బిగించడంతో ఎంతో మంది పేదలు విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే పరిస్థితి వస్తుందన్నారు.విద్యుత్ వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కుగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాయటమే అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మొబైల్ లాంటిదే అని ముందు రీచార్జ్ చేసుకుంటే విద్యుత్ సరఫరా ఉంటుంది లేకపోతే సరఫరా నిలిపివేస్తారని దీంతో మొత్తం చీకటిమయమయ్యే ప్రమాదం ఉందన్నారు.అంతే కాకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ,సరఫరా సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీంతో విద్యుత్తు చార్జీలపై ఎటువంటి నియంత్రణ ఉండదని,ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కొనుగోలు చేస్తారన్నారు . విద్యుత్ సరఫరా చేయడం కోసం ఊర్లను ప్రాంతాలను జిల్లాలను ఒక్కొక్కరు కొనుగోలు చేస్తారని ఒక్కొక్కరు ఒక్కొక్క ధర నిర్ణయిస్తారని ఇటువంటి పరిస్థితి ప్రజలకు, రైతులకు, విద్యుత్ వినియోగదారులకు తీవ్రమైన ఆర్థిక పెనుబారంగా మారుతుందని అంతేకాకుండా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, విద్యుత్ సంస్థలలో ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని ఆగస్టు 5న బద్వేల్ ఏ డి ఈ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమంలో ప్రజలు, రైతులు, విద్యుత్ వినియోగదారులందరూ భాగస్వామమై స్మార్ట్ మీటర్లను పెరిగిన ట్రూ ఆఫ్ చార్జీలను,ఇందన సర్దుబాటు చార్జీలను వెనక్కి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పి.బాలు, ఏ ఐ ఆర్ ఎల్ ఏ జిల్లా నాయకులు జకరయ్య, నియోజకవర్గ నాయకులు రామరాజు, ఏఐ సి సి టి యు పట్టణ కార్యదర్శి నారాయణ, వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు గంప సుబ్బరాయుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రజాస్వామ్యం ను అడ్డుకునే సర్క్యులర్ ను రద్దు చేయాలి

– విద్యాలయాలకలో ప్రజాస్వామ్యం ను కాపాడాలి







**ఆగస్ట్ 3 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** పాఠశాల లో రాజకీయాలు ప్రమేయని ఆపేసి కేవలం తల్లితండ్రులు ను, ఎస్ ఎం సి లు మాత్రమే ప్రవేశం ఉంటుంది అని జి ఓ తీసుకోరావడం విద్యార్థులు ప్రజాస్వామ్యం ను కూని చేసే విదంగా ఉందని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ విమర్శించారు. తిరుపతి నగరంలో దండి మార్చ్ దగ్గర విద్యార్థుల హక్కులు ను కాలరాసే జి ఓ ను తక్షణమే రద్దు చేయాలనీ జి ఓ కాపీ లను దగ్ధం చేశారు. పాఠశాల నుంచే విద్యార్థులు కు నాయకత్వ స్థాయి పెంపొందించే విధానాలు ప్రోత్సహించకుండా ఉన్న వాటిని కాలరాయడం దుర్మార్గం అని అన్నారు. కేరళ లో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల ఎన్నికలు నిర్వహించి విద్యార్థులను దేశ భవిష్యత్తు నిర్మించే శక్తులు గా తీర్చి దిద్దే విదంగా తయారు చేస్తుంటే మన రాష్టం లో మాత్రం విద్యార్థులు ను పక్క దారి పట్టించే విదంగా చేయడం సిగ్గు చెటని అన్నారు. జిల్లా కార్యదర్శి భగత్ రవి మాట్లాడుతూ పాఠశాల విద్యా పాఠ్య పుస్తకాలో ప్రజాస్వామ్యం, ఎన్నికలు గురించి చదువుతాం కానీ విద్యార్థుల కు ప్రజాస్వామ్యం, ఎన్నికలు, వారి సమస్యలు పరిష్కరం కోసం విద్యార్థి సంఘాలు ను అడ్డుకోవడం సిగ్గు మాలిన చర్యలు అని అన్నారు. ఇలాంటి జి ఓ లు ద్వారా విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులు ను అడ్డుకుంటే చూస్తు ఊరుకోమని అన్ని ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, వినోద్, తేజ, జిల్లా సహాయ కార్యదర్శి లు ఉమేష్, రమణ, వీరేష్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# బాలసాహిత్యం నేటి సమాజానికి అత్యవసరం





**ఆగస్ట్ 3 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్లో ప్రముఖ బాలసాహిత్య వేత్త డా? గంగిశెట్టి శివకుమార్ కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిన సందర్భంగా అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, పంచసహస్రావధాని డా? మేడసాని మోహన్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయంలో40 ఏళ్ల కిందట ఏం.ఏ, తెలుగు, పిహెచ్.డి, చేసిన ఓ అధ్యాపకునికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును బాల సాహిత్య సృజనకు గాను ఇవ్వడం ఆనందం కలిగించిందని, నేటి సమాజానికి బాలసాహిత్య అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. వారికి గతంలో ఎన్నో అవార్డులు వచ్చాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ వారు రాసిన ' కబుర్ల దేవత' పుస్తకాన్ని చూశాక ఎంతో గొప్ప అనుభూతి కలుగుతుందని, నైతికత, కుటుంబ వ్యవస్థ వంటి వాటి విశిష్టతను కథలు వివరిస్తాయని, కొన్ని కథలను వివరించారు. శివకుమార్ వంటి వారు విశ్వవిద్యాలయానికి గర్వకారణం అన్నారు. ప్రముఖ అవధాని డా? మేడసాని మోహన్ మాట్లాడుతూ శివకుమార్ తామంతా కలసి యస్వీయూ తెలుగు విభాగంలో చదువుకున్నామని, ఎం. ఏ. చదివే రోజుల్లో తను అవధానం చేస్తుండగా, శివకుమార్ కథలు చందమామ పత్రికలో అచ్చు అయ్యేవని, వారు మంచి బాల కథాసాహిత్యం సృష్టి చేశారని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ఆచార్య పి. సి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గంగిశెట్టి వారు బాల కథలే కాకుండా దేవాలయాలు, ప్రముఖ క్షేత్రాల చరిత్ర వెలికి తీశారని కల్పనా సాహిత్యంలో బాలకథ రాయడం చాలా కష్టమని ఆపని శివకుమార్ చాలా చాకచక్యంగా చేస్తారని అన్నారు. సన్మాన గ్రహీత డా? గంగిశెట్టి మాట్లాడుతూ , తాను 57 సంవత్సరాల నుండి పిల్లల కథలు రాస్తుంటే 70 సంవత్సరాల వయస్సులో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించడం ఆనందంగా వుందన్నారు. చందమామ పత్రికలో విజయా వారి బృందంతో కలిసి పనిచేయడం గొప్ప అనుభూతి అని, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంపూర్ణ కథకునిగా తయారు చేసిందని అన్నారు. ఈ సభలో ఆచార్య సి. గోవిందరాజు, ఆచార్య జక్కంపూడి మునిరత్నం,డా? నాగసూరి వేణుగోపాల్ డా? ఎం. రామలింగయ్య, డా? వి. ఆర్. రాసాని అంకమ నాయుడు డా? రాజశేఖర్ మొదలైన వారు తమ స్పందనను తెలిపారు. ప్రాచ్య పరిశోధన సంస్థ, శ్రీ కృష్ణదేవరాయ సత్సంగ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సభలో ప్రముఖ రచయితలు జిల్లెళ్ల బాలాజీ, కృష్ణస్వామి రాజు, మల్లీశ్వరరావు, మూరిశెట్టి గోవిందు, తోట వెంకటేశ్వర్లు, పేరూరు బాలసుబ్రహ్మణ్యం షణ్ముగం ఆచార్యులు దామోదర నాయుడు, ఆనంద నాయుడు, వెంకట్రావు, బాలాజీ, నరసింహా డా? నారాయణ,డా? వీరభద్ర, డా? ఆదిశేషయ్య డా? సునీల్, డా? అశోక్, డా? వెంకటేశ్ నాయక్, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నేహమే నిజమైన సంపద అంటున్న మిత్రులు, స్నేహితుల దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



**( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 03** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 1988 89 పదవ తరగతి బ్యాచ్కు చెందిన మిత్రులు స్నేహితుల దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు ముందుగా తమ పదవ తరగతి చిన్ననాటి మిత్రులు స్వర్గస్తులైన వారి పేరు మీద మొక్కలను నాటారు అదేవిధంగా వృద్ధులకు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం చేశారు మూగజీవులకు పండ్లు ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో అన్ని బంధాల కంటే స్నేహబంధం గొప్పదని నేటి సమాజంలో బంధువుల కంటే స్నేహితులే ముఖ్యంగా ఏదైనా ఆపదలో స్నేహితులే నిజమైన ఆత్మబంధువులుగా ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చిన నిలబడుతున్నారని అందుకే అటువంటి పవిత్ర బంధమైన స్నేహ బంధాన్ని అందరము నిలబెట్టుకోవడానికి గౌరవించుకోవడానికి పాటుపడాలని స్నేహితులని మోసం చేయడం అంత పాపం మరొకటి లేదని స్నేహితులకు సహాయం చేసుకోవాలని ఒకరి కోసం ఒకరు నిలబడాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో హరి సింహనాయుడు షేక్షావలి హరినాథ్ జై అన్న ఆచారి, ఉపాధ్యాయుడు రామకృష్ణ తిమ్మరాజు ఆటో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## టక్కోలు గ్రామంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు



**సిద్దవటం, ఆగస్టు 3: (ప్రజా జ్యోతి న్యూస్)** సిద్దవటం మండలం టక్కోలు గ్రామము ప్రధాన వీధుల్లో ఆదివారం రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి ఆధ్వర్యంలో వీధి లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి నాయకులు నాగ ముని రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు, ప్రతి రోజూ చెత్త సేకరణ కోసం ప్రత్యేక వ్యాన్ తిప్పడం జరుగుతుందని సేకరించిన చెత్తను సంపద కేంద్రానికి తరలించి తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి చెత్తను ఎరువుగా మారుస్తూ, అదే ఎరువును రైతులకు తక్కువ ధరకు అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది రవి కుమార్, సుబ్బారాయుడు సర్పంచ్ పి. లక్ష్మి దేవి టీడీపీ నాయకులు చిన్నపరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగలింగేశ పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే గౌరవ డాక్టరేట్ పొందిన ప్రథమ పోలీస్ కర్నూల్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.శేషయ్య.



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 03 కర్నూలు** క్షణం తీరికలేని ఉద్యోగం ఏదైనా ఉంది అంటే అది పోలీస్ ఉద్యోగం అని చెప్పవచ్చు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధి నిర్వహణలో నిరంతరం శ్రమిస్తూనే, సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించడం అంటే అది తప్పక గుర్తించాల్సిన విషయమే. ఇందుకు నిదర్శనంలా, అందరికీ ఆదర్శంగా గౌరవ డాక్టరేట్ పొంది పోలీసు వ్యవస్థకే గర్వ కారణంగా కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్.పి. శేషయ్య గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా శనివారం కలిసిన మీడియా తో ఇన్స్పెక్టర్ డాక్టర్.పి. శేషయ్య మాట్లాడుతూ నేను సర్వీస్ లో చేరినప్పటి నుంచి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ చేసిన పలు సామాజిక సేవా కార్యక్రమాల ప్రొఫైల్ ను ఎంపిక నిమిత్తం ఢిల్లీకి పంపించడం జరిగింది అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి వివిధ రంగాలలో ప్రత్యేక సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన వారి ప్రొఫైల్ లను పరిశీలించిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ నుంచి గౌరవ డాక్టరేట్ కోసం తనను ఎంపిక చేశారని ఇన్స్పెక్టర్ శేషయ్య తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి తనతో పాటు ఎంపికైన తెలంగాణ వాసి గీతాంజలి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ ను కూడా ఎంపిక చేశారు. జూలై 31న ఢిల్లీలో జరిగిన సమావేశంలో మా ఇద్దరికీ గౌరవ డాక్టరేట్ తో సన్మానించారని వారు తెలిపారు. ఈ అవార్డును వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, వరల్డ్ పీస్ యునైటెడ్ నేషన్ యూనివర్సల్, సీఈవో కవితాబజాజ్ గారి చేతుల మీదుగా అందుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ డాక్టర్ పి శేషయ్య గారిని పాత్రికేయుడు రెడ్డిపోగు రవికుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు

## అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి మాజీ ఎంపీపీ ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 03** వెల్దుర్తి పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ ప్రోగ్రాం లో మాజీ ఎంపీపీ ఎల్ ఈ . జ్ఞానేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాషా తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ డిప్యూటీ తాసిల్దార్ గురు స్వామి రెడ్డి సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## బ్యాట్మెంటన్ సుంకర. సాకేత్ సాస్థా ను అభినందించిన పలువురు



**తాళ్లపూడి,ఆగస్టు3, ప్రజాజ్యోతి న్యూస్** సికింద్రాబాద్ ఘట్కేసర్ లో నిర్వహించిన ఐసియస్ సి స్కూల్ గేమ్స్ 2025 అండ ర్14 షటిల్ బ్యాట్మెంటన్ ఆంధ్ర, తెలంగాణ రీజినల్ 3 టోర్నమెంటల్ లో తాళ్లపూడి గ్రామానికి చెందిన సుంకర. సాకేత్ సాస్థా రన్నర్ అప్ గా నిలిచాడు. ఈ సందర్భంగా జాతీయ షటిల్ బ్యాట్మెంట్ కోచ్ నాగులకొండ. వీరభద్ర రావు మాట్లా డుతూ సెప్టెంబర్ 24,25 తేదీలలో కోయంబత్తూర్ లో నిర్వహించే జాతీయ స్థాయి షటిల్ బ్యాట్మెంట్ కు సాకేత్ ఎంపిక అయినట్లు తెలి పారు .ఈ విజయం పట్ల స్వగ్రామైన తాళ్లపూడి లోని ప్రముఖులు సాకేత్ మరియు తండ్రి సుంకర.గంగరాజు కు శుభా కాంక్షలు తెలిపారు. కోయం బత్తూర్ లో జరిగే జాతీయ స్థాయి షటిల్ బ్యాట్మెంట్లో లో విజయం సాధించాలని పలువురు ఆకాంక్షించారు

## వేడంగి శివాలయం ప్రహరీకి ఐరన్ ద్వారం ఏర్పాటు.

కె యస్ యన్, కె వి యన్ ట్రస్ట్ వితరణ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్. కొట్టి రామం.ఆగష్టు 3.** పాలకొలు నియోజకవర్గంలోని వేడంగి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం (శివాలయం) కు ఈశాన్యంలో ప్రహరీకి ఉన్న ద్వారం శిథిలావస్థలో ఉండగా అది గమనించిన అదే గ్రామానికి చెందిన శ్రీ కొట్టి సూర్యనారాయణ, శ్రీమతి వెంకట నరసమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ కొట్టి భాస్కరరావు, సరస్వతి దంపతులు ద్వారమును పునర్నిర్మించటానికి ముందుకు వచ్చారు. శిదిలావస్థకు చేరిన ద్వారం స్థానంలో తమ ట్రస్ట్ తరపున 13 వేల రూపాయల వ్యయం తో ఐరన్ తో చేసిన ద్వారాన్ని ఏర్పాటు చేశారు. ఈశాన్యం వైపున ద్వారం పునర్నిర్మించటం పట్ల స్థానిక భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కర్నూల్ పట్టణం త్రీటౌన్ సీఐ శేషయ్య గారు చేసిన స్వచ్ఛంద సేవలకు గుర్తింపు పొంది డాక్టరేట్ అవార్డు రావడంతో సీఐ శేషయ్య గారిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపినారు

### ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టి.ఎం రమేష్ మాదిగ





**ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు.03 కర్నూలు** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ పట్టణం నందు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐగా శేషయ్య గారు బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తూ అసాంఘిక శక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ వెనకబడిన బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి ఆర్థిక స్తోమత లేని యువతకు ప్రోత్సాహాన్ని ఇచ్చి చేయూతనందించి స్కూల్లో చేర్పించి విద్యను అందించడం గౌరవించదగ్గ విషయం. అలాగే తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను వారి సంరక్షణ చూసుకుంటూ స్కూళ్లలో చేర్పించి వారికి కావాల్సినటువంటి ఆర్థిక విధానాలను భరోసా కల్పిస్తూ విద్యను అందించారు ఆయన చేస్తున్న స్వచ్ఛంద సేవలుకు గుర్తింపుగా డాక్టరేట్ అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయం ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నవారు ప్రతి ఒక్కరు స్వచ్ఛంద సేవలు చేపడితే ప్రజాస్వామ్యంలో అసమానతలు తొలగిపోయి సమానత్వంగా ప్రజలు అభివృద్ధి చెందుతారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూల్ సిటీ ప్రెసిడెంట్ గోవిందు మాదిగ కర్నూల్ పట్టణ కార్యదర్శి లక్ష్మన్న మాదిగ మద్దిలేటి మాదిగ మహిళా సంఘాల నాయకులు కళావతి మాదిగ తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

### : సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర హంపిరెడ్డి భవనంలో ఘనంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ 7వ జిల్లా మహాసభలు




**గుంతకల్లు ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):**ఆదివారం గుంతకల్లు పట్టణంలో హంపి రెడ్డి భవనం లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ 7 వ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని,పెండింగ్లో ఉన్న క్లైముల పరిహారాల ను వెంటనే చెల్లించాలని, 07-09-2020 నుండి జరిగిన వివాహాలకు, ప్రసవాలకు, సహజ, ప్రమాద మరణాలకు నిలుపుదల చేసిన పరిహారాలు సంక్షేమబోర్డు ద్వారా చెల్లించాలి,భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు స్కాలర్షిప్లు ఇవ్వాలి,స్టీల్, సిమెంట్ ధరలు తగ్గించాలి. ఉచితంగా ఇసుక అందించాలి, 2019 నుండి ప్రమాదాలలో మరియు అనారోగ్యంతో మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఈ డిమాండ్లపై రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమా లు ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. నూతన జిల్లా కమిటీ ఎన్నిక జిల్లా అధ్యక్షునిగా ప్రసాద్, కార్యదర్శిగా రామాంజనే యులు. కోశాధికారిగా వేణును తదితరులు 10 మంది సభ్యులను ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, అధ్యక్షులు జగదీష్,జిల్లా నాయకులు వెంకటనారా యణ,మారుతి ప్రసాద్,జాకిర్, ఉమా గౌడ్ మరియు జిల్లాలోని అన్ని మండలాల నుంచి ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన రామకృష్ణ మిషన్ దశమ వార్షికోత్సవ వేడుకలు..






**ఆగస్ట్ 3 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తిరుపతి ఆశ్రమ కార్యదర్శి సుకృతానంద జీ, నెల్లూరు ఆశ్రమ కార్యదర్శి హృదానందజీ, తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షులు గంగవరం శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. తరువాత స్వామీజీలు వేద మంత్ర పఠనం చేశారు. స్వామి సుకృతానందజీ మాట్లాడుతూ అందరికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఇవ్వడానికి రామకృష్ణ మిషన్ స్థాపించబడిందని అన్నారు. తిరుపతి విభాగం 1995లో స్థాపించామని, ఇక్కడ సేవా కార్యక్రమాలు చేపట్టడానికి వెంకటేశ్వర స్వామి అవకాశం ఇచ్చారని అన్నారు.శరీరం శాశ్వతం కాదని, ఆత్మ శాశ్వతమని, అందరం పరబ్రహ్మ నుంచే వచ్చామని, మళ్లీ అక్కడికే వెళతామని వివరించారు. భగవన్నామ స్మరణ చేయాలని శారదా మాత చెప్పారని గుర్తు చేశారు. ఇంకా భక్తులకు శారదా మాత ఆధ్యాత్మిక సూచనలు అనే అంశంపై ప్రసంగించారు. స్వామి హృదానందజీ గృహస్థ భక్తులకు శ్రీ రామకృష్ణ ఉపదేశం గురించి మాట్లాడుతూ మనస్సు భగవంతుని మీద నిలవాలంటే సత్సంగమం, సదసద్విచారం, ఏకాంతవాసం, మామనస్య మాధ్యచ లాంటి వాటి వల్ల సాధ్యమని చెబుతూ వాటి గురించి వివాయించారు. తరువాత గంగవరం శ్రీదేవి జగన్మాత భక్తాగ్రేసరుడు స్వామి వివేకానంద అని తెలిపే పలు అంశాల గురుంచి చెప్పారు. తమిళనాడు రాణిపేట కు చెందిన పారిశ్రామికవేత్త పక్యాల భాస్కర రావు రామకృష్ణ మిషన్ చేసే శివజ్ఞానే జీవ సేవ అనే అంశంపై ప్రసంగించారు. ఇటీవల రామకృష్ణ మిషన్ చేపట్టిన స్కిల్ దేవేలప్మెంట్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వామీజీలు సర్టిఫికెట్లు బహూకరించారు.

# మంత్రి నిమ్మలపై దాడి వెనుక వైసీపీ కుట్ర.

సాక్షి అసత్య కథనాలపై టీడీపీ నాయకుల ఆగ్రహం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 3.** గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పాలకొల్లు టిడ్కో గృహాల వద్ద మంత్రి నిమ్మల రామానాయుడుపై జరిగిన దాడి వెనుక వైసీపీ నాయకుల కుట్ర ఉందని స్థానిక టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ దాడిని కప్పిపుచ్చుకోవడానికి 'సాక్షి' పత్రిక అసత్య కథనాలు ప్రచురిస్తున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్, టీడీపీ నాయకులు పెచ్చేట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజిని కుమార్, మామిడిశెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, బోనం నాని తదితరులు మాట్లాడారు. 2022లో పాలకొల్లులో టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం అప్పటి స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ లు వేదిక ఎక్కుతుండగా, వైఎస్సార్సీపీ శ్రేణులు ఉద్దేశపూర్వకంగా అడ్డుకొని దాడికి పాల్పడ్డారన్నారు. మారణాయుధాలను సైతం ఉపయోగించి రామానాయుడును హత్య చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వైఎస్సార్సీపీ నేతలు.. ప్రోటోకాల్ ప్రకారం వేదికపై ఉండాల్సిన అధికార ప్రతినిధులపై దాడి చేసి, ఎటువంటి ప్రోటోకాల్ లేని వారు వేదికపై ఎందుకు ఉన్నారని టీడీపీ నేతలు ప్రశ్నించారు. ఆనాడు దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసినా, అప్పటి రాజకీయ ప్రమేయంతో పోలీసులు కేసు నమోదు చేయలేదని, పైగా దాడి చేసిన వారే తిరిగి బాధితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టగా పోలీసులు నమోదు చేశారని ఆరోపించారు. దాడి చేసిన వారిపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2022 లో పెట్టిన కేసు నమోదు చేసిందని వారు తెలిపారు. రామానాయుడు పై హత్య చేయాలనే ఆ రోజు బండి రమేష్ బటన్ నైఫ్ సైతం ఉపయోగించగా దానిని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు కూడా నమోదు చేయలేదన్నారు. నిమ్మల రామానాయుడు, అంగర రామ్మోహన్లపై దాడికి సంబంధించిన ఫోటోలు వీడియోలు స్పష్టంగా ప్రజలకు కనిపిస్తుంటే అసత్య సాక్షికి కనబడడం లేదా అని వారు ప్రశ్నించారు.ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు వేదిక మీదకు వెళ్లే ప్రయత్నం చేస్తే పిలవని వాళ్ళు గుంపుగా ఎందుకు వేదిక మీద ఉన్నారో ఎందుకు దాడి చేశారో చెప్పాలన్నారు. సాక్షి' పత్రికపై మండిపడిన టీడీపీ నేతలు ప్రజాభిమానంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రామానాయుడుపై అసత్య కథనాలు రాయడం, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికేనని టీడీపీ నేతలు పేర్కొన్నారు. మంత్రి రామానాయుడుకు ఉన్న ప్రజాదరణ వలనే మూడు ఎన్నికల్లోనూ ఆయన మెజారిటీ పెరుగుతూ వచ్చిందే తప్ప ఎక్కడా తగ్గలేదని వారు స్పష్టం చేశారు. 'సాక్షి' పత్రిక నిజాలు రాయాలనుకుంటే రాజకీయ ముసుగులో వైఎస్సార్సీపీ నాయకుడు యడ్ల తాతాజీ, అతని సోదరుడు నాగేశ్వరరావు తదితరులు కలిసి కోట్ల రూపాయల క్రికెట్ బుకే బాగోతం గురించి ఎందుకు వ్రాయలేదని టీడీపీ నేతలు ప్రశ్నించారు. పాలకొల్లులో ఈ రాకెట్ను పోలీసు శాఖ రట్టు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని వారు గుర్తు చేశారు. ఆ సమయంలో నగదు తో పాటు లాప్ టాప్, సెల్ ఫోన్లు , కార్లు వంటివి స్వాధీనపరచుకున్నారు. విశాఖపట్నంలో కోటి రూపాయల విలువైన విల్లాలోని ప్లాట్లో ఉంటూ వేలాది మంది యువత జీవితాలను నాశనం చేసిన క్రికెట్ బుకీల గురించి, వారి వల్ల ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న యువకుల గురించి 'సాక్షి'కి ఎందుకు కనబడటం లేదని వారు నిలదీశారు. క్రికెట్ బుకే ద్వారా అక్రమంగా ఆర్జించిన 24 కోట్ల రూపాయలు యడ్ల తాతాజీ బంకులోకి చేరిన మాట నిజం కాదా... ఆదాయపన్ను శాఖ అధికారులు సైతం పెద్ద మొత్తంలో లావాదేవీలపై ఆరా కూడా తీశారని ఇవేమీ అసత్యాల పత్రికకు కనిపించలేదా అన్నారు. వైసీపీ నాయకులు రాజకీయ ముసుగులో గుండా ఇజం, రౌడీయిజం, క్రికెట్ బెట్టింగు, గంజాయి బ్లేడు వంటి అరాచక కార్యక్రమాలకు పాల్పడ్డం మినహా ప్రజల గురించి ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. వైసీపీకి ఐదేళ్లు అధికారం ఇస్తే నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు ఏం చేశారని ప్రశ్నించారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసారని, రూపాయి ఖర్చు, తట్ట మట్టి పని కూడా నోచుకోలేదని తెలిపారు. ఏడాది పాలనలో మంత్రి రామానాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్యాల సాక్షి పత్రిక విష ప్రచారం చేస్తుందన్నారు. నియోజకవర్గంలో 14 కోట్లతో దమయ్యపర్తి మురుగు కాలువ ప్రక్షాళన, 12 కోట్లతో ఏటిగట్టు పనులు, 23 కోట్లతో కనకాయలంక కాజ్వే వద్ద వంతెన, ప్రభుత్వాసుపత్రి భవనం పూర్తి,డయాలసిస్ కేంద్రం, పూలపల్లి బీసీ కమ్యూనిటీ హాల్ భవనం, అంబేద్కర్ సామాజిక భవనం, ముస్లింల షాది ఖానా , హిందూ స్మశాన వాటిక, బొండాడ వెంకటరాజు గుప్తా, ఎన్టీఆర్ కళాక్షేత్రం, అబ్దుల్ కలాం పార్క్, చంద్రబాబు నాయుడు పార్కు, 15 కోట్లతో పట్నంలో మంచినీటి పథకం, విజ్జేశ్వరం నుంచి తాగునీటి పైపు లైన్ పనులు, పంట, మురుగు కాలువల ప్రక్షాళన ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తుంటే సాక్షి పత్రికకు కనబడట్లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికయినా అసత్య కథనాలు మాని నిజాలు వ్రాయాలని వారు సూచించారు.

## వైద్య చికిత్సకు పదివేలు ఆర్థిక సాయం అందించిన వసుధ పౌండేషన్.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 3.** ఒక పేద కుటుంబానికి చెందిన వ్యక్తికి వైద్య చికిత్సకు పదివేలు ఆర్థిక సాయం వసుధ పౌండేషన్. అందచేసింది. నరసాపురం మండలం దర్భ రేవు గ్రామానికి చెందిన చేకూరి సత్యనారాయణ రాజు( 85) పెరాలసిస్ తో తీవ్ర అనారోగ్యానికి గురై కొంతకాలంగా మంచానికే పరిమితమయ్యారు. ఆయన పరిస్థితి తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు మానవతా హృదయంతో స్పందించారు. పేషెంట్ సత్యనారాయణరాజుకు వైద్య ఖర్చుల నిమిత్తం వసుధ ఫౌండేషన్ నుండి రూ.10,000 ఆర్థికసాయం మంజూరు చేశారు. పాలకొల్లు లో ఆదివారం వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, పెనుమత్స జగపతిరాజు సంబంధిత చెక్కును పేషంట్ సత్యనారాయణ రాజు కుమారుడు వీర్రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణరాజు కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు గారికి, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ బుద్ధ రాజు గారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## మా నాయకుడు గౌరవ శాసనసభ్యులు పియుసి చైర్మన్ కోన

రవికుమార్ గారు అంటేనే అభివృద్ధి అంటేనే కోన రవికుమార్ గారు హాయ్ ను విమర్శించి నువ్వేదో పాపం గడుపుకోవాలి అనుకుంటున్నావు కానీ ఆయన విమర్శించే స్థాయి నీకు లేదు నువ్వు విమర్శిస్తుంటే ఎలా ఉంటదంటే అభివృద్ధి చేసుకునే గజరాజు నడిచి వెళు తుంటే మొరిగే కుక్కలా ఉంటది. మిస్టర్ చింతాడ రవికుమార్. అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం సంక్షేమంపై మేము ఎన్ని వందల కోట్లు ఈ సంవత్సరం కాలంలో ఆమదలవలసిన నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాము నీకు దమ్ముంటే బహిరంగ చర్చకు మేము సిద్ధం నువ్వు సిద్ధమా. కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుతో పట్టించాలంటే ఆ ప్రజలే గ్రామాల్లో మీకు తరిమే పరిస్థితి వస్తుంది అది ప్రతి ఇంటికి మీరు వెళ్తేనే తెలుస్తుంది కోటము ప్రభుత్వంలో సంక్షేమం ఏ రకంగా అందుతుందో. ఒక రకంగా చెప్పాలంటే మేము ఏమిస్తున్నాము మీరు ఇంటింటికి వెళ్తుంటే ప్రజలు మీకు తిరిగి చెప్తుంటే తలదించుకొని మేమెందుకు ఈ ప్రోగ్రాం కి వచ్చామా అనే పరిస్థితి నీలో నీ వైసీపీ నాయకుల్లో కార్యకర్తల్లో ప్రస్తుతం ఆమదాలవలస నియోజవర్గంలో ఉంది. నీ విమర్శలు కి మా అభివృద్ధికి మా సంక్షేమానికి నువ్వు ఏ టైం ఏ ప్లేస్ చెప్పినా నీకు సమానమైన మా తెలుగుదేశం పార్టీ సామాన్యమైన కార్యకర్తను పంపిస్తాం నీకు సమాధానం చెప్పడానికి. ఇకపై మా నాయకుడిపై కానీ కూటమి ప్రభుత్వంపై గాని విమర్శలు మానుకుంటే మంచిది లేదా ప్రజల్లో తిరిగే పరిస్థితి ఉండదు అని హెచ్చరిస్తున్నాం. మండల తెలుగుదేశం పార్టీ పొందూరు

## కడప స్పోర్ట్స్ స్కూల్స్ ను సందర్శించిన స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్లు...




**పోలవరం అన్వేషణ న్యూస్ ఆగష్టు 3** ఆంధ్రప్రదేశ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, అనిమిని రవి నాయుడు ఆదేశాలను మేరకు రాష్ట్రంలో అన్ని స్పోర్ట్స్ స్కూల్ లను సందర్శించి అక్కడున్న క్రీడాకారుల స్థితిగతులు, క్రీడా ప్రాంగణాలు, తదితర అంశాలను పరిశీలించి, క్రీడాకారుల సమస్యలను తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని స్పోర్ట్స్ డైరెక్టర్ జగదీశ్వరి తెలిపారు.ఆమె సహచర స్పోర్ట్స్ డైరెక్టర్లతో కడపలోని స్పోర్ట్స్ స్కూల్లో సందర్శించారు.

## మహిళలకు ఉచితంగా మగ్గం ,జర్దోసి శిక్షణా తరగతులు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం అగ్రహారం వీధిలో ఉన్న శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి మందిరంలో మహిళలకు ఉచితంగా మగ్గం , జర్దోసి శిక్షణా తరగతులను ఉచితంగా నిర్వహించారు. ఈ మేరకు మూడవ బ్యాచ్ శిక్షణా తరగతులను జిల్లా సేవాదళ్ సమన్వయ కర్త పప్పల నాగేశ్వర రావు ఆదివారం నాడు ప్రారంభించారు. మహిళలకు ఈ ఉచిత శిక్షణా తరగతులు వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహద పడతాయన్నారు. 40 మందికి ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటి కో ఆర్డినేటర్ మండ సాయి ప్రశాంత్ , సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్న రాధాకృష్ణ, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జోగాడను అభినందించిన వైస్సార్సీపీ నాయకులు.





**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 3.** పాలకొల్లులో రాహుల్ సామాజిక సేవా సంస్థ వృద్ధాశ్రమం నిర్వహిస్తూ పేద వృద్ధులకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా 2025-మధర్ థెరిస్సా జాతీయ పురస్కారం అందుకోబోతున్న జోగాడ ఉమామహేశ్వరరావు ను స్థానిక వైస్సార్సీపీ నాయకులు ఆదివారం రాహుల్ వృద్ధాశ్రమం వద్ద సత్కరిం మిత్రులు రాష్ట్ర వైసిపి ప్రచార విభాగం ప్రదాన కార్యదర్శి శ్రీ పెచ్చేటి కృష్ణాజి, వైసిపి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవ రాజేష్,వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీ వీరా మల్లికార్జునుడు, సివియర్ నాయకులు శ్రీ మామిడి శెట్టి చిట్టిబాబు, శ్రీ గొర్రెల రాంబాబు, శ్రీ రామానుజుల చిన మదు, శ్రీ వాసం శెట్టి సుబ్బారాయుడు, శ్రీ రాపాక శివకుమార్, శ్రీ వడ్డి సంజయ్, శ్రీ బొంతు వెంకట నరశింహరాజు, శ్రీ పసుపు లేటి రాజు తదితరులు.

# అభివృద్ధికి కేరాఫ్ ఎమ్మెల్యే కూన రవికుమార్

- సంక్షేమం గురించి మాట్లాడటం వేరు ....సంక్షేమం అంటే చేసి చూపించడం వేరు
- కూటమి ప్రభుత్వంలో అడుగడుగునా అభివృద్ధి , సంక్షేమం
- కూటమి ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలి
- వైసిపి నియోజకవర్గ నేత చింతాడ రవికుమార్ పై మండల టిడిపి నేతలు ఫైర్
- బాబు షూరిటి మోసం గ్యారెంటీ తో ప్రజల ముందుకు వెళు_న్న వైసిపి నేతలకు బుద్ధి చెప్తున్న ప్రజలు
- ప్రజల్ని కల్లబొల్లి మాటలతో తప్పుత్రోవ పట్టిస్తే ప్రజలే తరిమికొట్టే పరిస్థితులు ఏర్పడతాయి
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్

**పొందూరు ప్రజా జ్యోతి న్యూస్ :** ఎన్నడూ లేని విధంగా ఆమదాలవలస నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ అభివృద్ధికి కేరాఫ్ గా నిలుస్తున్నారని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,మాజీ ఏ.ఎం.సి చైర్మన్ అన్నెపు రాము , జిల్లా తెలుగు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి అన్నారు. కూటమి ప్రభుత్వం పై వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ ఆదివారం నాడు పొందూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు కూటమి ప్రభుత్వం పై , ఎమ్మెల్యే కూన రవికుమార్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఆయనపై విమర్శలు చేస్తూ తానేదో నాయకుడని నిరూపించుకోవాలని చూసిన ప్రజలు ఎప్పటికీ చింతాడను కార్యకర్త స్థాయిలోనే చూస్తారని ఎద్దేవా చేశారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ తో ప్రజల ముందుకు వెళ్తున్న వైసిపి నేతలకు చెడు అనుభవమే మిగులుతున్నదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చంద్రబాబు పై తప్పుడు ఆరోపణలు చేస్తుంటే ప్రజలే ఏ ఏ సంక్షేమ పథకాలు అందుతున్నాయో వైసిపి నేతలకు వివరించడం తో సిగ్గుతో వెనుతిరుగుతున్నారని విమర్శించారు. కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పు త్రోవ పట్టించాలని చూస్తే ప్రజలే మిమ్మల్ని తరిమి కొట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఏడాది కాలంలో ఆమదాలవలస నియోజకవర్గంలో వందల కోట్లు ఖర్చు పెట్టి చేపట్టిన అభివృద్ధి సంక్షేమం పై బహిరంగ చర్చకు మేము సిద్ధం నీవు సిద్ధమా అని సవాల్ విసిరారు .నీవు చేసే విమర్శలకు కూటమి చేపట్టే అభివృద్ధి ,సంక్షేమం పై చర్చించేందుకు ఏ ప్లేస్ చెప్పిన సమాధానం చెప్పేందుకు నీకు సమానమైన మా తెలుగుదేశం పార్టీ సామాన్యమైన కార్యకర్తను పంపిస్తామని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ చింతాడ కృష్ణ వాసుదేవ రావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కల్లూరు మండలం సింగిల్ విండో చైర్మన్ డి శేఖర్ గారి సన్మానం




**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 03 కర్నూలు జిల్లా** కల్లూరు మండల సొసైటీ సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన పర్ల గ్రామానికి చెందిన డి శేఖర్ ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగిల్ విండో సొసైటీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం జిల్లా కార్యదర్శి పంపున్న గౌడ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్పలు పాల్గొన్నారు ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు కుటుంబం నేపథ్యమే కాకుండా రైతు కుటుంబానికి చెందిన డి శేఖర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గా ఎన్నిక కావడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు రైతు కుటుంబం నుంచి రావడం వల్ల రైతుల సమస్యలు స్వతహాగా తెలిసి ఉంటాయని కావున రైతు సమస్యల పరిష్కారం కోసం సొసైటీల ద్వారా అధికంగా రుణాలు ఇప్పించి రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా కృషి చేస్తాడని నమ్మకం కల్లూరు మండలం రైతులందరికీ ఉందని ఆయన కల్లూరు మండల ప్రజలకే కాకుండా జిల్లాలోని అందరికీ కావాల్సిన వ్యక్తి డి శేఖర్ అని కొనియాడారు ఆయన రైతుల అభిమానాన్ని చురగొని భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పేరలిలో చింతాయపాలెం సహకార సంఘం ప్రమాణ స్వీకారం





కాలువ గండిని పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

**బాపట్ల ఆగస్టు 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం పేరలి గ్రామంలోని చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దిబోయిన తిరుపతయ్య,చైర్మన్‌గా, మార్పు పద్మారావు, కొసనా రామయ్యలు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానంతరం పేరాలమ్మ గుడి సమీపంలోని తుమ్మలపల్లి బ్రాంచ్ కాలువకు గండి పడిందని స్థానికులు చెప్పడంతో, ఎమ్మెల్యే తక్షణమే అక్కడికి చేరుకుని కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు, పమిడి భాస్కరరావు, పిట్ల వేణుగోపాల్ రెడ్డి, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లిఘనంగా సింగిల్ విండో ప్రెసిడెంట్ బొల్లు శ్రీనివాస రెడ్డి గారి ప్రమాణ స్వీకారం హాజరైన యువనేత గుమ్మనూరు ఈశ్వర్ గారు..





**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** ఈరోజు కొత్తపల్లి సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ఎన్నికైన టీడీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి శ్రీ. బొల్లు శ్రీనివాస రెడ్డి గారి మరియు డైరెక్టర్ వడ్డే పద్మావతి గారి ప్రమాణ స్వీకార మహోత్సవం పామిడి పట్టణం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంకి ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ. గుమ్మనూరు జయరాం గారి తనయుడు, యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ లి గారు మరియు లిజిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ గారు బ్యాంకు చైర్మన్ శ్రీ. ముంటిమడుగు కేశవరెడ్డి గారు హాజరవడం జరిగింది. ఈసందర్భంగా మొదటగా పామిడి పట్టణం ఎన్టీఆర్ విగ్రహం వద్ద గుమ్మనూరు ఈశ్వర్ గారికి బొల్లు శ్రీనివాస రెడ్డి గారు మరియు పద్మావతి గారు గజమాలతో స్వాగతం పలకడం జరిగింది. అనంతరం అక్కడి నుండి భారీ జన సందోహం తో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సర్కిల్ నుండి ఎద్దులపల్లి రోడ్డు మీదుగా రహమత్ ఫంక్షన్ హాల్ కు చేరుకోవడం జరిగింది. ఫంక్షన్ హాల్ నందు సింగిల్ విండో ప్రెసిడెంట్ బొల్లు శ్రీనివాస రెడ్డి గారు కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ గారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన బొల్లు శ్రీనివాస రెడ్డి గారికి ఈ పదవి రావడం ఎంతో సంతోషం అని వారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు.. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## నేడు జర్నలిస్టుల డిమాండ్స్ డే

**పాత్రికేయ మిత్రులందరూ పాల్గొనాలి.**

**ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ పెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుండా రామకృష్ణ పిలుపు.**

**పోడూరు, ఆగస్టు 3,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**నేడు (ఆగస్టు 4)న జర్నలిస్టుల డిమాండ్స్ డే ను నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీ డబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు గుండా రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రాల్లో 4వ. తేదీన భీమవరం కలెక్టర్ కార్యాలయం వద్ద కలెక్టర్ కు జర్నలిస్టుల డిమాండ్స్ తొ కూడిన వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టు లందరు 4వ తేదీ ఉదయం 10 గంటలకల్లా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత కూడుకున్న దన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా విలేకరుల సమస్యల పట్ల సానుకూలంగా ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని మనం వినతి పత్రం ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి మన ఉద్దేశం తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి జర్నలిస్టు ఈ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఆర్యవైశ్య వర్తక సంఘం ఎన్నికల్లో కొండపల్లి చిన్న సుబ్బారావు 84 ఓట్లతో ఘనవిజయం



**బద్వేల్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీలో ఆర్యవైశ్య వర్తక సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి ఈ ఎన్నికల్లో కె.వి సుబ్బారావు పై కొండపల్లి చిన్న సుబ్బారావు 84 ఓట్లతో ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా కొండపల్లి చిన్న సుబ్బారావు మీడియాతో మాట్లాడుతూ నాకు ఓటు వేసి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. నన్ను నమ్మి నా వెంట ఉండి నడిపించిన కనుమర్ల పూటీ ప్రసాద్ గారికి జూటూరు నాగరాజు గారికి సుబ్బరాజా గారికి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి అమ్మవారి శాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి చిన్న సుబ్బారావు వర్గ సభ్యులు భారీగా తరలివచ్చి బాణసంచా పేలుస్తూ పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల సందడితో కోన నివాసం కిక్కిరిసింది

**బాపట్లలో ఘనంగా కోన రఘుపతి జన్మదిన వేడుకలు**



**బాపట్ల ఆగస్టు 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గంలో ప్రముఖ రాజకీయ నేత, రాష్ట్ర శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన బాపట్లలోని నివాసం వద్ద అభిమానులు, ప్రజానీకం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రముఖులు పెద్దఎత్తున హాజరై సందడిగా మార్చారు.వేలాది మంది కోన అభిమానులు పూలహారాలు, శుభాకాంక్షలతో ఆయనను సత్కరించగా, హారతులతో ముంచెత్తారు. బాపట్ల నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ ప్రజల ప్రేమే నాకు బలం. జనసేవే నా ధ్యేయం అంటూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం అంతటా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఈ వేడుకలో,సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించగా, అనాథాశ్రమాలకు వస్త్రాలు, పేదవారికి దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక యువత ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ వేడుక హైలైట్‌గా నిలిచింది. పలువురు వక్తలు కోన రఘుపతి రాజకీయ జీవితాన్ని, ప్రజలతో ఆయన అనుబంధాన్ని ప్రశంసించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, అభిమానులు ఆయనతో సెల్ఫీలు తీయించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

## నిత్య పూజ స్వామి విడి దినాలు తలనీలాల వేలం పాట



**సిద్ధవటం ఆగస్టు 3 ప్రజా జ్యోతి న్యూస్** మండలం వంతాటి పల్లి గ్రామం లంకమల అడవుల్లో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన విడి దినాలకు 01.09.2025 నుండి 31.08.2026 వరకు (కార్తీక మాసం 2025, మహా శివరాత్రి 2026,3 రోజులు మినహాయి భక్తాదులచ్చే సమర్పించే తలనీలాలు మరియు తాత్కాలిక షాపు పెట్టుటకు 01.09.2025 నుండి 31.08.2026 వరకు వేలం పాటలు ఈ నెల 5వ తేదీ మంగళవారం ఉదయం 10:00 గంటలకు సిద్ధవటం శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ. శ్రీధర్ తెలియజేశారు .ఈ వేలం పాటలో పాల్గొనిదలచినవారు తలనీలలా కు లక్ష రూపాయలు, మరియు తాత్కాలిక షాపు పెట్టుటకు కు ఇరవై ఐదు వేలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పూర్తి మొత్తం చెల్లించి అచ్చు (డిపాజిట్ తో కలిపి) రశీదు పొందాలన్నారు. మిగిలిన షరతులు వేలం పాట సమయం లో తెలియజేస్తాము అని తెలిపారు.

## గౌరంపేటలో మురళి రాజు పర్యటన

**వైఎస్ఆర్సిపి నేత రిసెప్షన్‌కు హాజరైన ముదునూరి మురళీకృష్ణం రాజు**




**కాకినాడ ఆగస్టు 3 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని గౌరంపేట గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నేత, గ్రామ సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు సోదరుడు శ్రీను కుమార్తె రిసెప్షన్ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, వైఎస్ఆర్సిపి నేత మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మురళిరాజు గారు కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా మమేకమై, గ్రామస్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. పార్టీకి గల బలాన్ని గ్రామ స్థాయి నేతలే నిలబెడతారని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలో ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రముఖులు కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం సన్నిహిత వాతావరణంలో ఉత్సాహంగా జరిగింది.

# శ్రీ స్వామి నారాయణ సంప్రదాయ అక్షరధామ అధ్యక్షులు పూజ్యశ్రీ సాదు భద్రేశ స్వామివారిచే దర్శన విభాగ అధ్యాపకులకు సన్మానం మరియు అక్షర పురుషోత్తమ మండపంలో ద్వాదశ కలశస్థాపన

**ఆగస్ట్ 3 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న భాషోత్సవం అనే జాతీయ సదస్సులో భాగంగా ఈరోజు ఉదయం అక్షర పురుషోత్తమ మండపంలో ద్వాదశ కలశ స్థాపన కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి నిర్వహించడం జరిగినది. అద్వైత వేదాంత విభాగం అధ్యక్షులు ప్రొ.గణపతి భట్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం రుద్ర ఏకాదశి అనే వైదిక కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది హెూమము మరియు పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుండి దర్శన అలంకార వేదిక అనే కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి దర్శన విభాగ అధ్యాపకులకు సన్మానము మరియు దర్శన శాస్త్రీయ విషయాల పైన చర్చాగోష్టి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా, శ్రీ స్వామి నారాయణ సంప్రదాయ శోధసంస్థానం అక్షరధామం న్యూఢిల్లీ యొక్క అధ్యక్షులు పూజ్యశ్రీ శ్రీ సాదు భద్రేశ దాస స్వామి వారు విచ్చేసి ఈ యొక్క దర్శన శాస్త్రీయ విషయాలపై చర్చ గోష్టి చేసి, దర్శన విభాగ అధ్యాపకులను ప్రసస్తి పత్రములతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంతటిగా కూడా కోఆర్డినేటర్ గా ఉత్కల పీఠం డైరెక్టర్ డా. జ్ఞానరంజన పండా వ్యవహరించగా విశ్వ విద్యాలయంలోని దర్శన విభాగధ్యాపకులు మరియు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.



**సన్మాన గ్రహీతలు**

దర్శన సంకాయ డీన్ ప్రొ.వి.విష్ణుభట్టాచార్యులు, పరమాచార్య గురుకుల కేంద్ర డైరెక్టర్ మరియు అద్వైత వేదాంత విభాగం అధ్యక్షులు ప్రొ.కె.గణపతి భట్, ద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ప్రొ.నారాయణ, ఐక్యుఏసి డైరెక్టర్ అద్వైత వేదాంత విభాగ ఆచార్యులు ప్రొ. సతీష కె.ఎస్, ఆగమ విభాగ్యపకులు డా.పి.టి.జి. రంగ రామనజచార్యులు, అద్వైత వేదాంత విభాగ అధ్యాపకులు డా.నాగరాజు భట్, డా. షిండే మనోజ్ అంగద్, యోగ విభాగ అధ్యక్షులు డా.తపన్ కుమార్ గడై.

# పత్తికొండలో ఈశ్వర్ రెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన రైతు సదస్సుకు అధిక సంఖ్యలో రైతులు హాజరు కావాలి.

**సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు..**



**ప్రజా జ్యోతి తుగ్గలి** పత్తికొండ నియోజకవర్గంలోని నేడు మాజీ శాసన సభ్యులు, దివంగత నేత ఈశ్వర్ రెడ్డి భవనంలో జరుగుతున్న రైతు సదస్సును విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు.మండల కేంద్రమైన తుగ్గలిలో సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు తప్పకుండా మాజీ శాసనసభ్యులు దివంగత నేత ఈశ్వర్ రెడ్డి 46వ వర్ధంతి సందర్భంగా సాగు రైతులకు సౌకర్యాలను కల్పించాలని కోరుతూ రైతు సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రైతు సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై రైతు సమస్యలను విన్నవించాలని ఆయన కోరారు. దివంగత నేత ఈశ్వర్ రెడ్డి చేసిన సేవలు ఎన్నటికీ మరవరాని ఉన్నారు. భూస్వాముల కబంధహస్తాల్లో ఉన్న భూములను పేద రైతులకు పంపించిన ఘనత ఈశ్వర్ రెడ్డి కి దక్కిందన్నారు. ముఖ్యంగా రైతుల సమస్యలపై పోరాడ గలిగిన వ్యక్తి ఆయనే అన్నారు. అందుకే నియోజకవర్గమైన పత్తికొండలో ఈశ్వర్ రెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన రైతు సదస్సుకు అధిక సంఖ్యలో రైతులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రతా పథకాలు, సైబర్ నేరాల నియంత్రణ,



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన బ్యాంక్ మేనేజర్ బి దుర్గారావు.



**పోడూరు, ఆగస్టు 3,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**పోడూరు మండలం పోడూరు గ్రామంలో సంత మార్కెట్ , పెద్ద పేట లో ఆదివారం కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం క్రింద సామాజిక భద్రతా పథకాలు, ఆర్థిక అక్షరాస్యత, మరియు సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు.ఇండియన్ బ్యాంక్, పోడూరు శాఖ ఆధ్వర్యంలో మేనేజర్ బొంతు దుర్గారావు ప్రభుత్వం అందించే ప్రధాన మంత్రి సామాజిక సురక్షా పథకాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఇటీవల పెను మార్పులు చోటు చేసుకున్నాయని బ్యాంకు ఖాతాదారులు నగదు రైతు లావాదేవీల పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన , అటల్ పెన్షన్ యోజన తదితర పథకాల పై ఖాతాదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. బ్యాంకు పరిధిలోని ప్రజలందరూ ముఖ్యంగా పేద వర్గాలకు చెందిన వారందరూ పీఎం ఆర్థిక భరోసా పథకాలు వినియోగించుకుని కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించుకోవాలి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన బ్యాంకు మిత్ర పాయింట్ల సదుపాయాలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని బ్యాంక్ మేనేజర్ సూచించారు.బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఎన్ ముని చరణ్ మాట్లాడుతూ సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. సైబర్ స్కాములు, ఫిషింగ్ మోసాలు మరియు ఆన్లైన్ బ్యాంకింగ్ సురక్షా చర్యల గురించి కూడావివరించారు. ప్రజలు తమ ఆర్థికపరమైన డేటాను ఎలా సురక్షితంగా ఉంచుకోవాలనే దిశగా సూచనలు అందించారు. మొబైల్ ఫోన్ కి వచ్చే ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని తద్వారా బ్యాంక్ ఖాతాలోని డబ్బు పోగొట్టుకోవద్దని , టెక్నాలజీ పరంగా ముందుకు వెళుతున్నప్పటికీ ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా మెలగడం ద్వారా అదుపు చేయడం సులభమే అన్నారు. అపరిచిత వ్యక్తులు మీకు ఫోన్ చేసి లేదా మెసేజ్ లు పెట్టి మీరు బ్యాంకు లోనూ కు అర్హుడవని, మీకు లాటరీ తగిలిందని, ఆన్లైన్ ఉద్యోగాలు ఉన్నాయని తదితర విషయాలపై ఆశ చూపి ప్రజలకు కొంత సొమ్ము వేసి వాళ్ళ నుంచి ఓటిపి అడిగి , లేదంటే యాప్ ఇన్స్టాల్ చేసుకోమంటారు. చేసుకున్న వెంటనే మన ఫోను వాళ్ళ ఆధీనంలోకి వెళ్లిపోయి మన ఖాతా నుండి సొమ్ము మొత్తం కొల్లగొడతారు. ఇది క్లిక్ చేయండి, అది క్లిక్ చేయండి అని మెసేజ్లు లేక ఫోన్ కాల్స్ వస్తాయి వాటిని నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ విషయాలను ప్రజలందరికీ తెలియజేయాలని కోరారు . సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు , ఆర్బిఐ మరియు పలువురు అధికారులు పలుసార్లు హెచ్చరించిన చదువుకున్న వారు కూడా మోసాలు బారిన పడుతున్నారు అన్నారు.పోడూరు పరిధిలోని ఇప్పటికే పలు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించా మని ఎవరైనా కోరితే ఆయా గ్రామాల్లో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని బ్యాంక్ మేనేజ్ ప్రకటించారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, బ్యాంక్ మిత్ర లు సుశీల, దొంగ పాండురంగ, పుచ్చకాయల వసంత కుమార్ మరియు బ్యాంక్ ఖాతా దారులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ఉపయోగించాలి





**ఆమదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వం హెూం శాఖ ఆధ్వర్యంలో మహిళలు, బాలికల రక్షణ కోసం శక్తి యాప్ రూపొందించిందని, అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా పోలీస్ సేవలు పొందవచ్చని శక్తి టీం ఎస్సై జి.వాసుదేవరావు టీం సభ్యులు ఏఎస్ఐ డి.రమణమూర్తి విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక జ్యోతిరావు పూలే గర్ల్స్ కళాశాల, పాఠశాల విద్యార్థినిలకు శక్తి యాప్ పై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 100, 112, 181, 1091, 1098, 1930, 1972 అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కల్పించారు. పోక్సో యాక్ట్ వల్ల మహిళలకు గల ప్రయోజనాలను వివరించారు. బాల్య వివాహాలు చేయడం నేరమని అటువంటి వాటిని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా బాల్యవివాహాలు చేసినట్లయితే పై తెలిపిన టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. మిస్సింగ్ అయిన వారి గురించి, మానవ అక్రమ రవాణా గురించి ఈ సందర్భంగా శక్తి టీం వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల సిబ్బంది ఉన్నారు.

# నూతన వంతెన అప్రోచ్ పనులు వేగవంతం చేయాలి.





అధికారులను, ఏజెన్సీలను ఆదేచించిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల.

**పోడూరు, ఆగస్టు 3,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**నూతన వంతెన పనులు వేగవంతంగా పనులు చేయాలని జల వనరుల శాఖ మంత్రి డా నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో మెయిన్ రోడ్ వంతెన క్రాక్ లు రావడంతో అధికారులు కూటమి నాయకులతో కలిసి ఆదివారం డ్యామేజ్ ను పరిశీలించి, నూతన వంతెన అప్రోచ్ నిర్మాణ పనులు 2 నెలలో పూర్తిచేయాలని అధికారులను ఏజెన్సీ నీ ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2016లో వంతెన అప్రోచ్ నిర్మాణానికి 1కోటీ 23 లక్షలు రూపాయలు మంజూరు చేసి పనులు మొదలుపెట్టి 2019 వరకు జరిగిన తర్వాత అధికారం మారడంతో వచ్చిన ఇన్చార్జులు అధికారాన్ని అనుభవించారు తప్ప పనులు మాత్రం కొంచెం కూడా ముందుకెళ్లలేద న్నారు.మళ్లీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమానికి ముందు పీట వేస్తూ వంతెన అప్రోచ్ పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.అతి త్వరలోనే వంతెన అందుబాటులోకి వస్తుందని ఆయనతెలిపారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# స్నేహితుల రోజు ఆనందంలో విషాదం

- నాగావళి నదిలో యువకుడు గల్లంతు
- నది లోతులో చిక్కుకుపోవడంతో అనంతలోకాలకు చేరిన యువకుడు
- మృతుడు దుర్గా ప్రసాద్ పార్వతీపురం మనం జిల్లా పాలకొండకు చెందిన వ్యక్తి
- మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలింపు





**బూర్జ , ప్రజా జ్యోతి న్యూస్ :** స్నేహితుల రోజు ఆనందంలో విషాదం చోటు చేసుకుంది. శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం లాభం గ్రామ సమీపంలోని నాగవళి నదిలో స్నానంకు ఆరుగురు స్నేహితులు వెళ్లారు. వీరితో సురక్షితంగా ఐదుగురు స్నేహితులు ఒడ్డుకు చేరుకున్నారు. వీరిలో దుర్గాప్రసాద్ (19) (చిట్టినాయుడు) లోతులో చిక్కుకుపోయి మృతి చెందారు. లోతులో చిక్కుకుపోయిన స్నేహితుడును మిగతా స్నేహితులు కాపాడేప్రయత్నం చేశారు. కాపాడడం విపలం కావడంతో ప్రక్కనే వున్న లాబాం గ్రామస్తులకు మిగతా స్నేహితులు తెలియజేశారు. లాబాం గ్రామం నుంచి వచ్చిన యువకులు నదిలో దిగి కాపాడే ప్రయత్నం చేయగా అప్పటికే దుర్గాప్రసాద్ మృతి చెందారు. విషయం తెలిసిన పోలీసులు ఘటానా స్థలంకు చేరుకుని మృతదేహంను శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికు తరలించారు.మృతి చెందిన దుర్గాప్రసాద్ పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ డివిజన్ కేంద్రంలోని బల్లంకి వీధికు చెందిన యువకుడుగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం మృతుడు దుర్గాప్రసాద్ పాలకొండలోని తమ్మినాయుడు కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుచున్నాడు.దుర్గాప్రసాద్ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# ప్రశ్నించే విద్యార్థి గొంతుకను ఉరితాడు వేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

విద్యార్థుల సమస్యలపై విద్యార్థి సంఘల నాయకులు పోరాటాలు చేయకూడదా?

ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం..

పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను దగ్ధం చేసిన గుంతకల్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు.

ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరిక ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్



**గుంతకల్లు ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి అజంత సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ మాట్లాడుతూ విద్యాసంస్థలలో విద్యార్థి సంఘాల నాయకు లను అనుమతి లేదు అని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది . దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి అదేవిదంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి విద్యార్థుల హక్కుల కోసం విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు చేస్తున్న విద్యార్థి సంఘాలను అణువుదొక్కే విధంగా ఈ కూటమి ప్రభుత్వం ఉత్తర్వు లను జారీ చేసింది ఈ విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని.ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవేనని శ్రీ చైతన్య నారాయణ భాష్యం ఈ పాఠశాలల ఫీజుల దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్మకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారు మేలుకోసమే ఉత్తర్వులని అన్నారు.విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయయి ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవా లని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని,ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. "విద్యార్థి సంఘాలను అణచి వేయడమే లక్ష్యంగా ఉన్న ఈ ఉత్తర్వులు ఆమోదయోగ్య మయ్యే ప్రకారం లేవని. అన్ని ప్రజాస్వామ్యవాద శక్తులు ఈ దుర్నీతికి వ్యతిరేకంగా పోరాటా నికి సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్, పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్ ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు శంకరప్ప,ప్రవీణ్, రంజిత్ నాయక్,వంశీ మల్లీజర్జున,ప్రవీణ్ నాయక్, రియాజ్,పండు,అంజి,అనిల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కమిటీలను పూర్తిగా రద్దు చేయాలి.

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల డిమాండ్.

**అనంతగిరి మండలం. ఆగస్టు 3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ సంస్థ గత గ్రామపంచాయతీ కమిటీ ఎన్నికలు ఇటీవల కాలంలో జరిగినప్పటికీ. కమిటీ సభ్యుల ఎంపికలో అనేక అవకతవకలు జరగాయనే ఆరోపణ వినిపిస్తున్న నేపథ్యంలో అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అరకు ఇన్చార్జి శివేరిదోన్నుదొర తక్షణం స్పందించి ప్రస్తుతం నిర్వహించిన గ్రామ పంచాయతీ కమిటీలను పూర్తిగా రద్దు చేయాలని పార్టీ సీనియర్ నాయకులు.కార్యకర్తలు డిమాండ్ చేశారు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా అధ్యక్షులు.కార్యదర్శులు సభ్యులు ఎంపిక ప్రక్రియ జరిగిందని కొన్ని పంచాయితీలలో ఎంపికైన సభ్యులు పేర్లు కాకుండా పార్టీకి సంబంధం లేని వారి పేర్లను నమోదు చేసి ఎంపిక చేసినట్లు సమాచారంతోపాటు పక్క ఆధారాలు ఉన్నాయని కార్యకర్తలు ఆదివారం నాడు స్థానిక విలేకరులను కలిసి తెలిపారు. పార్టీలో కష్టపడిన వారినీ గుర్తించి పదవులు బాధ్యత అప్పగించాలి తప్ప పార్టీకి పనిచేయని వారు నేడు పదవులు పొందేందుకు ముందుకు వస్తున్నారని అటువంటి వారిని గుర్తించి కార్యకర్తలు. నాయకులు తిరస్కరించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని సమయంలో ఒక్కరూ ముందుకు వచ్చి పార్టీని నడిపించే బాధ్యతలు తీసుకోలేదని పార్టీ అధికారంలోకి రాగానే పదవులు కావాలని పాకలాడుతున్నారని సీనియర్ కార్యకర్తలు గుర్తు చేశారు. అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు పార్టీ పరిశీలకులు వాస్తవాలను గమనించి కమిటీలను రద్దుచేసి తిరిగి ఎన్నికలు నిర్వహించకపోతే అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీలో తీవ్రమైన వ్యతిరేకతో పాటు పార్టీ సభ్యతలకు సీనియర్ నాయకులు.సీనియర్ కార్యకర్తలు రాజీనామాలు చేసే పరిస్థితి

# బల్లికురవలో గ్రానైట్ క్వారీ ఘోర ప్రమాదం

ఆరుగురు కార్మికుల మృతి కలెక్టర్ పరామర్శ

**బాపట్ల ఆగస్టు 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా బల్లికురవ మండలం కొణిదెన గ్రామంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆదివారం ఉదయం సత్య సాయి కృష్ణ గ్రానైట్ క్వారీలో పనిచేస్తున్న కార్మికులపై మట్టి కదలడం వల్ల అంచు విరిగి భారీ గ్రానైట్ బండలు కిందపడ్డాయి. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు కార్మికులు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మరొరిద్దరు నరసరావుపేట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించే సమయంలో మృతి చెందారు. మొత్తం మృతుల సంఖ్య ఆరుగురికి చేరింది. మిగిలిన ఎనిమిది మందిలో ఆరుగురు స్వల్ప గాయాలతో, ఇద్దరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.ప్రమాద సమయంలో క్వారీలో మొత్తం 16 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. వారందరూ ఒడిశా రాష్ట్రానికి చెందినవారు. కురిసిన వర్షం ప్రభావంతో మట్టి కదలడంతో బండలు జారి కార్మికులపై పడినట్టు ప్రాథమిక సమాచారం. ఘటనపై కలెక్టర్ జె. వెంకట మురళి తీవ్రంగా స్పందించారు.





నరసరావుపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన కార్మికులను స్వయంగా పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణం ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 14 లక్షల చొప్పున పరిహారం,తీవ్రంగా గాయపడిన ఇద్దరికి 10 లక్షల ఆర్థిక సహాయం,స్వల్ప గాయాలైనవారికి ఒక్కొక్కరికి 1 లక్ష చొప్పున ఆర్థిక సాయం,వైద్య ఖర్చులన్నిటినీ పూర్తిగా ప్రభుత్వం భరిస్తుంది,ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు క్వారీ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయగా, మైనింగ్ శాఖ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మృతదేహాలను తక్షణం వారి స్వగ్రామాలకు తరలించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని క్వారీలలో భద్రతా చర్యలు బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించాం,అని కలెక్టర్ స్పష్టం చేశారు.

# నాడు ఆదరణ.. నేడు నిరాదరణ

**అద్భుత పథకానికి మంగళం**

**కిట్ల కోసం దవాఖానల్లో ఎదురుచూపులు**

**గజ్వేల్ మాతాశిశు దవాఖానలో ప్రతినెలా 400 వరకు డెలివరీలు**

**కిట్ అందక ఇబ్బంది పడుతున్న బాలింతలు**

**గజ్వేల్ :** ప్రభుత్వ దవాఖానల్లో పుట్టిన పిల్లల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్‌ను దిగ్విజయంగా అమలు చేసింది. ఈ పథకం ప్రజల్లో ఎంతో ఆదరణ పొందింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేసీఆర్ కిట్‌ను పక్కన పెట్టి పథకాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. కేసీఆర్ కిట్లను సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆసక్తి చూడడంలేదు. దీంతో నాడు ఎంతో ఆదరణ పొందిన పథకం.. నేడు అటకెక్కింది. ప్రభుత్వ దవాఖానల్లో కిట్లను అందించకపోవడంతో బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో 16 రకాల వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్‌ను ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవించిన బాలింతలకు పంపిణీ చేయడంతో పాటు ఆడశిశువు జన్మిస్తే రూ.13వేలు, మగ శిశువు జన్మిస్తే రూ.12వేలను ఖాతాలో జమ చేసింది. వీటన్నింటికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడినట్లు పరిస్థితులను బట్టి తెలుస్తున్నది. ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీ అయిన మహిళలకు కిట్ అందక ఇబ్బందులు పడుతున్నారు. కేసీఆర్ కిట్ అమలు తర్వాత సర్కార్ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. దవాఖానల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ఒకవైపు, మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూనే మరోపక్క కేసీఆర్ కిట్‌తో పాటు ప్రోత్సాహకంగా కేసీఆర్ ప్రభుత్వం డబ్బులు అందజేసింది. మహిళలు గర్భం దాల్చిన తరువాత గ్రామాల్లో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు గర్భిణుల వివరాలు సేకరించేవారు. అనంతరం వారి వివరాలను ఆన్‌లైన్ చేసి దవాఖానల్లో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి డబ్బులు



ఖాతాలో జమచేసేవా రు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ దవాఖానలో డెలివరీ అయిన తర్వాత 102 వాహనంలో తల్లీబిడ్డను తీసుకెళ్లి ఇంటి వద్ద వదిలి పెట్టేవారు. నేడు కాంగ్రెస్ ప్రభు త్వం ఇవన్నీ అమలు కావడం లేదు.

**గజ్వేల్ ఎంసీహెచ్‌లో..**

గజ్వేల్‌లోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో(ఎంసీహెచ్) ప్రతిరోజు 15 నుంచి 20వరకు డెలివరీలు అవుతున్నాయి. అందులో సాధారణ ప్రసవాలకు ఎక్కువగా వైద్యులు ప్రయత్నం చేస్తున్నారు. ప్రతినెలలో ఒక్క గజ్వేల్ దవాఖానలోనే 350 నుంచి 400వరకు డెలివరీలు అవుతున్నాయి. వీరంతా కిట్ అందుకోలేకపోతున్నారు. కేసీఆర్ కిట్‌కు వచ్చిన ఆదరణను చూసి ఈ పథకాన్ని ఇలాగే కొనసాగిస్తే కేసీఆర్‌కే పేరు వస్తదనే భయంతో కిట్ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్వస్తి పలికిందనే ఆరోపణలు ఉన్నాయి.

**ఎంసీహెచ్‌గా పేరు మార్పు..**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కేసీఆర్ హయాంలో మిగిలిన కిట్లను స్టాక్‌లో ఉన్న వాటికి కేసీఆర్ ఫొటో ఉంటే దానిపై స్టిక్కర్ అతికించి కేసీఆర్ కిట్ పేరుకు బదులు మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్(ఎంసీహెచ్) పేరుగా మార్చి అందుబాటులో ఉన్న వాటిని అందించారు. పాత స్టాక్ అయిపోయిన తర్వాత కొత్త కిట్ల పంపిణీకి కాంగ్రెస్ ప్రభుత్వం స్వస్తి పలికింది. ఇప్పటికి గ్రామాల్లో గర్భిణుల నుంచి ఆధార్ కార్డు, బ్యాంకు వివరాలు ఆశ వర్కర్లు సేకరించి ఆన్‌లైన్ చేస్తున్నప్పటికీ కిట్లు, డబ్బులు అందడం లేదు. కిట్లు, డబ్బులు ఇవ్వకుండా వివరాలు సేకరించడంతో గర్భిణులు ఆశ కార్యకర్తలను తమ వివరాలు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు.

# డిసెంబర్ 9లోపు ప్యాకేజీ పూర్తి చెల్లింపు

## సీఎం హామీని తెలియజేసిన అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల :** డిసెంబర్ 9 లోపు సీఎం హామీతో ప్రతి రూపాయిని ఉదండాపూర్ వల్లూరు ముంపు గ్రామస్తుల ఇంటికి చేర్చే బాధ్యత తనదేనని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 175 కోట్ల రూపాయలను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద విడుదల చేసిన శుభ సందర్భంగా ఆదివారం ఉదండాపూర్ రిజర్వాయర్లో ముంపు గ్రామాల ప్రజలకు సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. విలక్షణ రాజకీయ లక్షణాలతో రాష్ట్రంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు వినూత్న రీతిలో వేల మందికి భోజనం పెట్టి వారికి రావలసిన ప్రతి పైసా అందే వరకు వారికి అండగా నిలుస్తానని దీనికోసం ఏం చేయడానికైనా తాను సిద్ధమేనని ప్రకటించి నిర్వాసితుల గుండెల్లో కొండంత భరోసా నింపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ ప్రాజెక్ట్ నిర్వాసితుల గూడును గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టించుకో పోగా వారి సమస్యలను గాలికి వదిలేసిన నేపథ్యంలో వారికి అండగా నిలబడతానని అవసరమైతే సర్కారుతోనైనా కలబడుతానని హామీ ఇచ్చి రంగంలోకి దిగిన అనిరుద్ రెడ్డి తన నిర్విరామ ప్రయత్నాలతో ఒకవైపు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని రూ.25 లక్షల కు పెంచే విషయంగా ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి



తెస్తూనే, మరొకవైపు మూడు విడతలుగా రూ.250 కోట్లను నిర్వాసితుల ప్యాకేజీ కోసం మంజూరు చేయించారు. లక్షల మంది రైతుల బాగు కోసం ఉదండాపూర్ నిర్వాసితులు చేసిన త్యాగం అమూల్యమైనది. ఆ త్యాగధనుల కోసం చివరి వరకు తాను అండగా నిలబడతానని ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఉదండాపూర్ ప్రాజెక్టు లో భాగమైన వల్లూరు గ్రామం వద్ద వేలాదిమంది నిర్వాసితులతో సహపంతి భోజనం చేశారు. వారికి తానే స్వయంగా అన్నం వడ్డించారు. పుట్టి పెరిగిన ఊర్లను, ఇళ్లను పోగొట్టుకుంటున్నామన్న బాధతో కంటతడి పెట్టుకుంటున్న వారికి భుజం తట్టి ధైర్యం చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు ఫోన్ చేసి ఉదండాపూర్ భూ నిర్వాసితులకు మనం అండగా ఉండాలి, నీవు వెళ్లి వారికి నా తరఫున భోజనం పెట్టమని చెప్పారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డిసెంబర్ 9వ తారీకు లోపు ఉదండాపూర్ భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులను పూర్తిగా చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసితులు తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి అనిరుద్ రెడ్డి గవర్నమెంట్ అని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీను, రామాంజనేయులు, జలంధర్, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి, కౌన్సిలర్లు చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, సుంకసారి రమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ల వెంకటయ్య, టౌన్ అధ్యక్షుడు మినాజోద్దీన్, మాజీ ఎంపీపీ నిత్యానందం, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు బాద్మీ ధ్రువ, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, నేతలు అశోక్ యాదవ్, అనిల్ కుమార్, వంశీధర్ రెడ్డి, వంశి చారి, జగదీశ్వర చారి, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ ఉమా అగస్త్యేశ్వరస్వామి ధర్మకర్తల మండలి కమిటీ ప్రమాణ స్వీకారం

**పెనుమదంలో వైభవంగా మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు**

**ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా తంగెళ్ళ సత్యనారాయణ**

**ముఖ్య అతిథులుగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే**



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, జులై -3 :** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పెనుమదంలో కొలువైన శ్రీ ఉమా అగస్త్యేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సోమవారం ఉదయం అత్యంత వైభవంగా జరుగుతుందని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తంగళ్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విచ్చేయుచున్నారని తెలిపారు. తొలుత ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తదుపరి ప్రమాణ స్వీకార మహోత్సవానికి అందరూ ఆహ్వానితులేనని సత్యనారాయణ పిలుపునిచ్చారు.

# బల్లికురవ గ్రానైట్ క్వారీ ఘటన స్థలాన్ని పరిశీలించిన బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రమాద పరిణామాలపై అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు



**బాపట్ల ఆగస్టు 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బల్లికురవ మండలం కొణిదెన గ్రామంలోని సత్య సాయి కృష్ణ గ్రానైట్ క్వారీలో చోటుచేసుకున్న ఘోర ప్రమాద ఘటనపై బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాద స్థలానికి చేరుకుని ఘటన జరిగిందెలా, ఎంత మంది కార్మికులు అక్కడ పని చేస్తున్న సమయంలో ప్రమాదం సంభవించిందన్న విషయాలను స్థానిక అధికారులచే వివరంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రానైట్ క్వారీ యాజమాన్యం భద్రతా నిబంధనలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగే అవకాశముందని అనుమానిస్తున్నాం. ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు ఘటనపై సమగ్ర విచారణ ప్రారంభించారు. మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో దర్యాప్తు కొనసాగుతుంది అని తెలిపారు. కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టే వ్యవహారాలను ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం అక్కడి పోలీసు సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ప్రమాదంలో మొత్తం ఆరుగురు కార్మికులు మృత్యువాత పడగా, మిగిలినవారు చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులు కఠిన భద్రత ఏర్పాట్లు చేశారు.

# బద్వేల్ మున్సిపాలిటీ వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఓబులాపురం ఓబులేసు



**గోపవరం ఆగస్టు 3 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి గా ఓబులాపురం ఓబులేసు ను పార్టీ నియమించడం జరిగింది. అందుకు అభినందనలు తెలుపుతూ. బద్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా గారికి శాలువాతో సత్కరించి న ఓబులాపురం ఓబులేసు. అలాగే ఆయన మాట్లాడుతూ పార్టీ నామీద ఎంతో నమ్మకం ఉంచి బద్వేల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు. ఎంతో సంతోషం వ్యక్తపరచాడు. ఇకనుంచి పార్టీకి ఎంతో నమ్మకంతో బద్వేల్ మున్సిపాలిటీలో పార్టీ గెలుపుకు. నా వంతు కృషి చేస్తానని. అలాగే వైఎస్ఆర్సిపి బద్వేలు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గా. కావడానికి ఎమ్మెల్యే గారి సహాయంతో ఈ పదవి నాకు రావడం జరిగింది అందుకు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా మేడం గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను

# హైదరాబాద్ కలెక్టర్ హరిచందనపై సీఎస్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్

**హైదరాబాద్ :** కలెక్టర్ హరిచందన, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ రేషన్ కార్డుల విషయంలో తప్పుడు ప్రకటనలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించారని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకుప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణకు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ గౌడ్ ఫిర్యాదు చేశారు. ఇటీవల హైదరాబాద్ బంజారాహిల్స్‌లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో హరిచందన, డీఎస్ చౌహాన్ పాల్గొన్నారని.. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేశారని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. 'గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డుల ఇచ్చిన దాఖలాలు లేవు. చాలామంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు' అని డీఎస్ చౌహాన్ అన్నారని తెలిపారు. అలాగే 'గత 12 ఏళ్ల కింద నేను సబ్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు రేషన్ కార్డులు ఇచ్చాం. మళ్లీ ఇప్పుడే ఇస్తున్నాం' అని హరిచందన వ్యాఖ్యానించారని పేర్కొన్నారు. ఇవన్నీ తప్పుడు ఆరోపణలేనని.. బీఆర్ఎస్ ప్రభుత్వం నిబంధనల ప్రకారం 6.47 లక్షల రేషన్ కార్డులను ఇచ్చిందని ఆ లేఖలో వివరించారు. అధికారులు ప్రజాప్రతినిధుల మెప్పు కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి హానికరమని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న సదరు అధికారులపై

## మీకు ఈ నట్స్ గురించి తెలుసా..?
## రోజూ గుప్పెడు తినండి చాలు, ఎన్నో లాభాలను పొందవచ్చు!



బాదంపప్పు, పిస్తా, జీడిపప్పు.. ఇలా చాలా రకాల నట్స్ గురించి మనకు తెలుసు. కానీ మీరు ఎప్పుడైనా టైగర్ నట్స్ గురించి విన్నారా..? వీటిని మీరు సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. కానీ వీటి పేరు టైగర్ నట్స్ అని మీకు తెలిసి ఉండదు. ఇతర నట్స్ లాగే ఈ నట్స్ కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని కూడా మనం ఆహారంలో భాగం చేసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను చుఫా లేదా ఎర్త్ ఆల్మండ్స్ అని పిలుస్తారు. అయితే ఇవి నట్స్ జాబితాకు చెందుతాయి. కానీ భూగర్భంలో పండుతాయి. ఈ నట్స్ మీద ముడతలు పడినట్లు తొక్క ఉంటుంది. ఇవి కాస్త తియ్యగా, క్రీమ్ రుచిని కలిగి ఉంటాయి. సాధారణ నట్స్ అంటే అలర్జీ ఉన్నవారు టైగర్ నట్స్‌ను తీసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను రోజూ గుప్పెడు మోతాదులో తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ నట్స్‌ను తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

టైగర్ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. ఈ నట్స్‌లో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది కూడా ఫైబర్ లాగే పనిచేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. టైగర్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగు పడుతుంది. ముఖ్యంగా అమైలేజ్, లైపేజ్, కాటలేజ్ అనే ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి తగ్గుతాయి.

**గుండె సంరక్షణకు..**

టైగర్ నట్స్‌ను తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైగర్ నట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది రక్త నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ఈ నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను, రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె సురక్షితంగా ఉంటుంది.

**డయాబెటిస్ ఉంటే..**

టైగర్ నట్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే ఆర్జినైన్ అనే సమ్మేళనం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నట్స్‌ను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. టైగర్ నట్స్‌లో విటమిన్ సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి, ఇవి ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఈ నట్స్‌లో అధికంగా ఉండే జింక్, ఐరన్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను తింటే బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా టైగర్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ఎరుపు రంగు పాలకూరతో ఎన్నో లాభాలు..
# తరచూ తినాల్సిందే!



మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల ఆకుకూరల్లో పాలకూర కూడా ఒకటి. దీన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. పాలకూరను తింటే అనేక పోషకాలు కూడా లభిస్తాయి. అయితే పాలకూర పేరు చెప్పగానే ఆకుపచ్చ రంగులో ఉండే ఆకులే ఊహకు వస్తాయి. కానీ మీకు తెలుసా ? ఇందులోనూ అనేక వెరైటీలు ఉన్నాయి. వాటిల్లో ఎర్ర పాలకూర కూడా ఒకటి. ఇది ముదురు ఊదా రంగులోనూ ఉంటుంది. మార్కెట్‌లో మనకు ఈ పాలకూర కూడా లభిస్తుంది. ఎరుపు రంగు పాలకూరలో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే ఆ కూరకు ఎరుపు రంగు వస్తుంది. ఆకుపచ్చ రంగు పాలకూరలాగే ఎరుపు రంగు పాలకూర కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికం..**

ఎరుపు రంగు పాలకూరలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇందులో బీటా సయనిన్స్, ఆంథో సయనిన్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆకుపచ్చ పాలకూరలో ఉండవు. అందువల్ల ఎరుపు రంగు పాలకూరను తింటే యాంటీ ఆక్సిడెంట్లను అధిక మొత్తంలో పొందవచ్చు. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య చాయలు తగ్గుతాయి. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ పాలకూరను తింటే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

ఎరుపు రంగు పాలకూరలో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ వల్ల రక్త నాళాలపై పడే ఒత్తిడి తగ్గి రక్త నాళాలు ప్రశాంతంగా మారుతాయి. రక్త నాళాలు వెడల్పు అవుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల గుండెపై పడే భారం తగ్గుతుంది. ముఖ్యంగా బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు ఈ పాలకూరను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఈ పాలకూరను తింటే శరీరంలోని కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా లభిస్తాయి. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. ఈ పాలకూరను తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి.

**శరీర శక్తి సామర్థ్యాలకు..**

రోజూ శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు ఎరుపు రంగు పాలకూర జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. దీని వల్ల శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతుంది. దీంతో ఉత్సాహంగా మారుతారు. మళ్లీ యాక్టివ్‌గా పనిచేస్తారు. శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. కండరాలకు మరమ్మత్తులు జరుగుతాయి. కండరాలు త్వరగా కోలుకుని శక్తిని పుంజుకుంటాయి. దీంతో మళ్లీ దృఢంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. ఎరుపు రంగు పాలకూరలో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పాలకూర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా ఎరుపు రంగు పాలకూరతో అనేక లాభాలను పొందవచ్చు. కనుక దీన్ని తరచూ తినాలి.

# మాట కటువైతే... ముర్రి పాలు విరుగుతాయ్!



ప్రసవవేదనతో ప్రాణాల్ని తోడేసిన ఆ కొత్తబిడ్డలోకి తన ప్రాణాలు నింపి... తనలోంచి బయటకు తోడిన ప్రాణాలను మళ్లీ నెమ్మది నెమ్మదిగా పునఃప్రతిష్ఠించుకుంటూ ఉంటుంది అమ్మ. అలా అప్పుడప్పుడే కోలుకుంటున్న కీలక తరుణంలో ఆ అమ్మ పట్ల జడ్జిమెంటల్‌గా కొన్ని కామెంట్స్ చేయవద్దని కోరుతున్నారు మానసికవేత్తలు. ఆ పోస్ట్ పార్టమ్ 'బ్ల్యూస్ తాలూకు 'నీలి'నీడల్ని క్రమంగా బిడ్డపై ప్రేమ పెంచుకుంటూ ఇంద్రధనుస్సులాంటి ఫ్లయింగ్ కలర్స్‌గా మార్చుకునే తరుణంలో ఆ కామెంట్లు ఆమెలో అపరాధభావం నింపుతాయంటూ హెచ్చరిస్తున్నారు. సూచన అనే మారువేషం వేసుకుని కర్కశాన్ని కనిపించకుండా కప్పేస్తూ ఉండే... పలకకూడని ఆ పరుష పదాలేమిటో చూద్దాం. ఈనెల మొదటి తేదీతో మొదలై ఈ వారమంతా తల్లి పాల వారోత్సవాలు కొనసాగుతుంటాయి. ఈ సందర్భంగా బుజ్జాయికి తల్లి పాలే పట్టమంటూ సిఫార్సు చేస్తుంటారు డాక్టర్లు. 'బాటిల్ పాలు బొజ్జ నింపుతాయేమోగానీ... అమ్మ పాలు కడుపునింపడంతో పాటూ ఆత్మనూ నింపుతాయంటున్నారు' వైద్య నిపుణులు. ఈ సమయంలో కొన్ని మాటలు కొత్త తల్లితో చెప్పకూడదంటూ వారు సూచిస్తున్నారు.

**కొందరు పెద్దాళ్ల పెడసరం మాట**

ఇది ఎంతమాత్రమూ తల్లితో చెప్పకూడని మాట. బిడ్డకు తల్లి పాలను మించిన ఆహారం లేదు. డాక్టర్లు నిర్దిష్టంగా వద్దని చెబితే మినహా బిడ్డకు పాలుపట్టకుండా ఉండనే కూడదు. పైగా ముర్రి పాలతో పట్టే ముర్రు పాలు ఇంకా ఇంకా మేలూ మంచీ చేసేవే. ఆ ముర్రు పాలనే కొలెస్ట్రమ్ అంటారు. తల్లిని దేవత అన్నాక అమ్మ అమృతం పట్టక పోతే ఎలా! అందుకే అనేక అనారోగ్యాలూ... ఎప్పుడో వృద్ధాప్యంలో బిడ్డకు వచ్చే ఎన్నో జబ్బుల్నించి రక్షించే ఆ పాలు అమృతాలు కాకుండా ఎలా పోతాయి. అమృతానికి అంటు ఏమిటి? పాలకు మైలేమిటి? అందుకే తల్లి ఏ పరిస్థితుల్లో ఉన్నా బిడ్డకు అమ్మ పాలు పట్టాల్సిందే.

**ఏమో.... పట్టావో లేదో?"**

అనుభవజ్ఞురాలంటూ ఆరా తీసే మహిళ

పాలు తాగుతుండే పా పాయి చక్కగా బరువు పెరుగుతుంటే చాలు. పాలు తన ఒంటికి పడుతున్నట్టే లెక్క. తల్లి ఇచ్చే ఆ పాలబువ్వనంతా బిడ్డ ఒంటికంతా పట్టేలా ఏర్పాటు చేస్తుంది ప్రకృతి. అందుకే నెలల పా పాయిలకు మలవిసర్జన అంతగా కాక పోవచ్చు. కొన్నిసార్లు మల విసర్జనకు రెండు మూడురోజులూ పట్టవచ్చు లేదా రోజులో రెండుసార్లు కూడా కావచ్చు. కానీ మూత్రంతో రోజుకు ఆరుసార్లైనా డయపర్ తడిపేస్తుంది బేబీ! అలా రోజూ పాలు తాగే పసి పాప... రోజులో ఐదారుసార్లు పక్కతడిపేస్తుంటే చాలు.

ఇక పా పాయి ఏడుస్తుందంటే అర్థం పాలు సరి పోలేదని కాదు... అది కోలిక్ అని పిలిచే కడుపునొప్పి వల్ల కావచ్చు. చెప్పుకోలేని చెవినొప్పి ఉండచ్చు. అందుకే... పాప అదేపనిగా ఏడుస్తుంటే ఒకసారి చిన్నపిల్లల డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లాలి. అంతేతప్ప జడ్జిమెంటల్‌గా కామెంట్స్ పాస్ చేయకూడదు.

మా కాలంలో బిడ్డకు మూడేళ్లు వచ్చే వరకూ పట్టేవాళ్లమమ్మా..."

తమ కాలమైన గతమంతా గొప్పేనంటూ చెప్పే ఓ పెద్దావిడ మాట

బిడ్డకు ఆర్నెల్లు వచ్చేవరకూ పాలు పట్టడం తప్పనిసరి. చిన్నారి పా పాయికి పాలే సరైన ఆహారం. ఆర్నెల్ల తర్వాత నెయ్యీ పప్పూతో గుజ్జుగుజ్జుగా కలిపిన అన్నం గోరుముద్దలతోనూ, గుజ్జుగా నలిపే పండ్ల బువ్వతో క్రమంగా ఘనాహారమంటూ అలవాటు చేయడాన్ని ఇంగ్లిష్‌లో 'వీనింగ్' అంటారు. ఇలా చేస్తూ కూడా ఏడాది ఏడాదిన్నర వరకూ పాలు పడుతూనే ఉండవచ్చు. డాక్టర్ చెప్పిన ఏ కారణాల వల్లనో లేదా బిడ్డకు సరిపడా పాలు తల్లికి పడకనో ఆపేయాల్సి వస్తే... అందుకు అనేక కారణాలుండవచ్చు. అందుకే అదేదో నిష్ఠూరంగా ఎలా పడితే అలా మాట్లాడాల్సిన మాట కాదు.

"బిడ్డ బరువు సరిగా పెరుగుతున్నట్టుగా లేదు... పాలు సరిగా పట్టడం లేదా?"

%-% పెత్తనం చేస్తున్నట్టుగా పెదవి దాటించే ఓ పెద్దావిడ ఆరా!

బిడ్డకు పాలు సరి పోయాయంటే... కడుపు నిండిన వెంటనే పా పాయి కనీసం గంటా గంటన్నర పాటు నిద్ర పోతుంది. పాలు తాగాక కనీసం గంటసేపైనా పా పాయి పడుకుందంటే చిన్నారికి కడుపు నిండినట్టే లెక్క. కొందరు బిడ్డలు కాస్త పీలగా ఉండొచ్చు. అందరూ బొద్దుగానే ఉండరు కదా. అలా చూసి... ఇలా నిష్టూరాలు ఆడకూడదు. మొదట్లో ఒకవైపు పాలు తాగడానికి బిడ్డకు 20 నిమిషాల నుంచి 25 నిమిషాలూ పట్టవచ్చు. పాలు తాగే నైపుణ్యం పెరుగుతున్నకొద్దీ పా పాయి 5 %-% 10 నిమిషాల్లోనే పాలు తాగేస్తుంటుంది. అయితే... పాలు పట్టేటప్పుడు మొదట వచ్చే పాలను ఫోర్ మిల్క్ అంటారు. అందులో నీటి మోతాదు ఎక్కువగా ఉంటుంది. అది తాగేశాకే హైండ్ మిల్క్ అనే పాలొస్తాయి. ఇందులో బిడ్డ పెరుగుదలకు కావాల్సిన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవన్నీ కొవ్వులే అయినా పాప ఒంటికి హాయిగా పట్టేలా చేస్తుంది ప్రకృతి.

**కొత్త తల్లితో కినుక మాటలు ఎందుకు మాట్లాడకూడదంటే...**

కొత్త తల్లికి అంతా కొత్తే. కొంగులో బంగారు బిడ్డతో కొత్త తల్లికి అసలే కంగారు. పాప పుట్టే సమయంలో అనుభవించే వేదనతో కొన్నిసార్లు పాపపై కోపం వచ్చేలాంటి ' పోస్ట్ పార్టమ్ బ్లూస్' వర్కవుట్ అవుతూ ఉంటాయి. అవి క్రమంగా తగ్గుతుండే సమయంలో ఇలాంటి నిష్ఠూరాలతో అమ్మమనసుకు కష్టం కలిగిస్తాయి. అలాంటి వ్యాఖ్యలు ఆమెను మానసికంగా దెబ్బతీసి గిల్ట్‌ను నింపవచ్చు. మొదటే తెలియని తనం... అసలే అనుభవలేమి... పైగా ఇలాంటి మాటలు!! వీటితో ఆమెలో ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం దెబ్బతింటే ఇంకా ఇంకా సమస్యలు రావచ్చు. అందుకే అలాంటిలాంటి అనుచిత వ్యాఖ్యలు వద్దంటూ సూచిస్తున్నారు సైకియాట్రిస్టులు, సైకాలజిస్టులు.

## బిజినెస్

# ఏడబ్ల్యూఎస్ కొత్త సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మోడల్




బెంగళూరు: అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) కొత్తగా ఏఐ డ్రివెన్ డెవలప్‌మెంట్ లైఫ్‌సైకిల్ మోడల్‌ను ఆవిష్కరించింది. కైరో, అమెజాన్ క్యూ డెవలపర్‌లాంటి టూల్స్‌ను ఉపయోగించి, కృత్రిమ మేథ (ఏఐ)తో సాఫ్ట్‌వేర్‌ను రూపొందించేందుకు ఇది ఉపయోగపడుతుంది. దీనితో మానవ పర్యవేక్షణలో కోడింగ్, టెస్టింగ్‌లాంటి పనులను ఆటోమేట్ చేయడం ద్వారా సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసే వ్యవధిని నెలల నుంచి రోజుల స్థాయిలోకి కుదించవచ్చని సంస్థ తెలిపింది. అలాగే మెరుగైన ఏఐ విధానాలను షేర్ చేసుకునేందుకు ఏఐ-నేటివ్ బిల్డర్స్ కమ్యూనిటీని కూడా ప్రవేశపెట్టినట్లు వివరించింది. అటు ఏడబ్ల్యూఎస్ స్కిల్ బిల్డర్ ద్వారా అంతర్జాతీయంగా 27 లక్షల మంది విద్యార్థులకు, ఉచితంగా ఏఐ ట్రైనింగ్ యాక్సెస్ అందిస్తున్నట్లు ఏడబ్ల్యూఎస్ తెలిపింది. జనరేటివ్ ఏఐని ఉపయోగించి వాస్తవ ప్రపంచపు సవాళ్లను పరిష్కరించే డెవలపర్లకు 2 మిలియన్ డాలర్ల విలువ చేసే క్రెడిట్స్‌ను ఇచ్చేలా ఏడబ్ల్యూఎస్ ఏఐ లీగ్‌ను కూడా ప్రకటించింది.

## 7 నుంచి జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఐపీఓ




ప్రముఖ పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్‌కు చెందిన జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ సంస్థ జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) ఈ నెల 7న ప్రారంభమై 11న ముగియనుంది. ఐపీఓ ద్వారా నిధుల సమీకరణ లక్ష్యాన్ని మాత్రం కంపెనీలో గతంలో నిర్దేశించుకున్న రూ.4,000 కోట్ల నుంచి రూ.3,600 కోట్లకు తగ్గించుకుంది. ఐపీఓలో భాగంగా రూ.1,600 కోట్ల తాజా ఈక్విటీని జారీ చేయడంతో పాటు ప్రస్తుత వాటాదారులకు చెందిన రూ.2,000 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫఎస్) పద్ధతిన విక్రయించనున్నట్లు సెబీకి సమర్పించిన రెడ్ హియరింగ్ ప్రాస్పెక్టస(ఆర్‌హెచ్‌పీ) లో కంపెనీ వెల్లడించింది. ఓఎఫఎస్ ద్వారా ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం అపోలో మేనేజ్‌మెంట్ రూ.931.80 కోట్లు, సినర్జీ మెటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ రూ.938.50, ప్రభుత్వ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ రూ.129.70 కోట్ల విలువైన వాటాను ఉపసంహరించుకోనున్నాయని జేఎసడబ్ల్యూ వెల్లడించింది. ఆర్సిల్ ఐపీఓ కోసం దరఖాస్తు: అవెన్యూ క్యాపిటల్ పెట్టుబడులు కలిగిన అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (ఆర్సిల్).. ఐపీఓ ద్వారా నిధుల సమీకరణకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా ప్రస్తుత ప్రమోటర్లు, వాటాదారులు 10.54 ఈక్విటీ కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నట్లు డీఆర్‌హెచ్‌పీలో కంపెనీ పేర్కొంది.

# యూపీఐలో వచ్చిన మార్పులేమిటంటే




మీరు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, అమెజాన్ పే వంటి డిజిటల్ చెల్లింపుల యాప్‌లు వాడుతున్నారా..? ఈ యాప్‌ల ద్వారా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను వినియోగించుకుంటున్నారా..? అయితే, ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే ఈ నెల 1 నుంచే యూపీఐ సేవల్లో కొన్ని మార్పులు వచ్చాయి. అయితే, ఈ మార్పులతో రోజువారీ చెల్లింపులపై ఎలాంటి ప్రభావం ఉండనప్పటికీ, యూపీఐ సేవల వినియోగంపైన మాత్రం యూపీఐ అభివృద్ధి, నిర్వహణ సంస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొన్ని పరిమితులను విధించింది. ఆ వివరాలు..

**బ్యాంక్ బ్యాలెన్స్**

ఇప్పటివరకు వినియోగదారులకు యూపీఐ ద్వారా అనుసంధానిత బ్యాంకు ఖాతాలో ఎంత నగదు ఉందని ఎన్ని సార్లైనా పరిశీలించే వెసులుబాటు ఉంది. తాజాగా ఈ సేవలపై ఎన్‌పీసీఐ పరిమితి విధించింది. ఈ నెల 1 నుంచి ఒక్కో యూపీఐ యాప్ నుంచి రోజులో 50 సార్లు మాత్రమే బ్యాంకు అకౌంట్‌లోని బ్యాలెన్స్‌ను చెక్ చేసుకునే వీలుంటుంది. అత్యధిక లావాదేవీలు చోటు చేసుకునే సమయాల్లో వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించేందుకు ఎన్‌పీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, యూపీఐ యాప్ నుంచి జరిపే ప్రతి చెల్లింపు పూర్తయ్యాక మీ ఖాతాలో నిల్వ ఎంత మిగిలి ఉందనేది వెంటనే చూడగలుగుతారు.

**ఆటో చెల్లింపులు**

వర్తకులకు స్వయంచాలక (ఆటోమెటిక్) చెల్లింపులు లేదా నెలవారీ ఈఎంఐ, ఓటీటీల సబ్‌స్క్రిప్షన్ పునరుద్ధరణ, మ్యూచువల్ ఫండ్ పథకాల్లో క్రమానుగత పెట్టుబడులు (సిప్) వంటి పునరావృత చెల్లింపులను ఇకపై ఉదయం 10 గంటలకు ముందు లేదా రాత్రి 9.30 గంటల తర్వాతే ప్రాసెస్ చేయడం జరుగుతుందని ఎన్‌పీసీఐ తెలిపింది. వ్యవస్థపై లావాదేవీల ప్రాసెసింగ్ భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.

బ్యాంక్ అకౌంట్ వివరాలు యూపీఐ వినియోగదారులు ఇకపై తమ మొబైల్ నంబరుతో అనుసంధానితమైన బ్యాంకు ఖాతాల వివరాలను రోజులో గరిష్ఠంగా 25 సార్లు మాత్రమే పొందగలుగుతారు.

**పేమెంట్ స్టేటస్**

యూపీఐ వినియోగదారులు పెండింగ్‌లో ఉన్న లావాదేవీ స్టేటస్ (స్థితిని) కేవలం మూడు సార్లే చెక్ చేసుకునే వీలుంటుంది. అది కూడా, ఒకసారి పరిశీలించాక కనీసం 90 సెకన్ల తర్వాతే మళ్లీ చెక్ చేసుకోగలుగుతారు.

## రూ.1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్..

# 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా!

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌ను ప్రకటించింది. భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ప్రత్యేకంగా 'ఫ్రీడమ్ ప్లాన్' పేరుతో కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్ కింద వినియోగదారులు కేవలం రూపాయికే 30 రోజుల పాటు 4జీ సేవలను పొందే వీలు కల్పిస్తున్నది. అయితే, పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇటీవలే బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా తన స్వదేశీ 4జీ నెట్‌వర్క్‌ను విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసింది. ఈ ఫ్రీడమ్ ప్లాన్‌లో భాగంగా వినియోగదారులకు అపరిమిత లోకల్-ఎస్టీడీ కాల్స్, రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటా, రోజుకు వంద ఎస్ఎంఎస్‌లు, ఉచితంగా సిమ్ సైతం లభిస్తుంది. ఈ ఆఫర్ ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంటుందని ప్రభుత్వరంగ సంస్థ తెలిపింది. ఈ ఆఫర్ కోసం యూజర్లు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ ఔట్‌లెట్‌కు వెళ్లి కొత్త కనెక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని.. రూపాయి చెల్లించి ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చని పేర్కొంది. అయితే, ఈ ప్లాన్‌లో కీలక కేవలంలో కొత్తగా బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకునే వారికి




మాత్రమే వర్తించనున్నది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ సేవలు వాడుతున్న లేదంటే ఇతర నెట్‌వర్క్ నుంచి పోర్ట్ అవ్వాలనుకునే వారికి ఈ ఆఫర్ వర్తించదని స్పష్టం చేసింది. ఈ ప్లాన్ ముగిసిన తర్వాత మిగతా సేవలను కొనసాగించేందుకు తప్పనిసరిగా రెగ్యులర్ ప్లాన్స్‌లో ఏదో ఒకదాన్ని రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్‌లో రూ.147 ప్లాన్‌తో రీచార్జ్ చేస్తే అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు రోజుకు 2జీబీ డేటా లభిస్తుంది.

బీఎస్ఎన్ఎల్ టైర్-2, టైర్-3 నగరాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నది. ఇందులో భాగంగా మేకిన్ ఇండియాలో భాగంగా తయారు చేసిన స్వదేశీ 4జీ టెక్నాలజీని వినియోగిస్తున్నది. డిజిటల్ ఇండియా దిశగా కీలక అడుగుగా పేర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా లక్షకుపైగా టవర్లు ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రైవేట్ సంస్థలు రూ.349, రూ.379, రూ.399లకు 4జీ ప్లాన్స్‌ని అందిస్తుండగా.. బీఎస్ఎన్ఎల్ మాత్రమే రూపాయికే కొత్త ప్లాన్ తీసుకువచ్చి ప్రైవేట్ సంస్థలకు షాక్ ఇచ్చింది. గమనించదగ్గ విషయం ఏంటంటే.. ప్రైవేట్ టెలికాం కంపెనీలు 5జీ సేవలతో పాటు ఓటీటీ యాప్‌లను కూడా ఉచితంగా అందిస్తున్నప్పటికీ.. బీఎస్ఎన్ఎల్ ప్రస్తుతం కేవలం 4జీ సేవలకే పరిమితమైంది. ఇటీవలి కాలంలో కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల బిజినెస్‌ను వచ్చే ఏడాది 50శాతంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎంటర్‌ప్రైజ్ బిజినెస్‌ను 25-30శాతానికి, ఫిక్స్‌డ్ లైన్ బిజినెస్‌ను 15-20శాతం వరకు పెంచాలని సూచించారు.

## స్పోర్ట్స్

# దృష్టంతా మ్యాచ్‌పైనే..! పనిభారంపై సిరాజ్ ఆసక్తికర వ్యాఖ్యలు!

భారత్-ఇంగ్లండ్ మధ్య చివరిదైన టెస్ట్ మ్యాచ్ రసవత్తరంగా మారింది. భారత్ నిర్దేశించిన 374 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ జట్టు మూడోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది. ఇంగ్లండ్ గెలుపొందాలంటే ఇంకా 324 పరుగులు చేయాలి. అయితే, సిరీస్‌లో హైదరాబాదీ మహ్మద్ సిరాజ్ బౌలింగ్ చర్చనీయాంశంగా మారింది. ఎలాంటి విశ్రాంతి లేకుండా ఈ ఫాస్ట్ బౌలర్ వరుసగా ఐదు టెస్టు మ్యాచులు ఆడాడు. జట్టుకు అవసరమైన సందర్భాల్లో వికెట్లు తీస్తూ ఆదుకుంటూ వస్తున్నాడు. సిరాజ్ ప్రస్తుతం సిరీస్‌లో అత్యధికంగా 19 వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకు 10 ఇన్నింగ్స్‌లలో దాదాపు 160 ఓవర్లు బౌలింగ్ వేసి ఆకట్టుకున్నాడు. అయితే, వరుస మ్యాచుల నేపథ్యంలో విశ్రాంతి తీసుకోవాలని అనిపించిందా? అని సిరాజ్‌ను ప్రశ్నించగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేను విశ్రాంతి గురించి ఆలోచించను. ఎప్పుడూ మ్యాచ్ గురించి మాత్రమే ఆలోచిస్తాను. దేశం కోసం ఆడటాన్ని నేను ఇష్టపడతాను. నా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని నేను




కోరుకుంటాను. ప్రణాళిక రూపొందించుకొని వాటిని అమలు చేస్తేనే ఫలితాలు వస్తాయి' తెలిపాడు. ప్రస్తుతం టీమిండియాలో పనిభారం అంశం చర్చనీయాంశంగా మారింది. టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు టీమ్ మేనేజ్‌మెంట్ ఐదు టెస్టుకు విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు ఐదు మ్యాచుల్లో మూడు మ్యాచులకు అందుబాటులో ఉంటాడని సెలక్షన్ కమిటీ చైర్మన్ అగార్కర్ సైతం తెలిపాడు. బుమ్రా గైర్హాజరీలో సిరాజ్ బౌలింగ్ భారాన్ని తన భుజాలపై వేసుకున్నాడు. తాను బాధ్యతలు తీసుకునేందుకు ఇష్టపడతానని సిరాజ్ తెలిపాడు. తనకు బాధ్యతలు అంటే ఇష్టమని.. తాను జస్సీ బాయ్‌ని మిస్ అవుతున్నానని, తనకు అతను సీనియర్ బౌలర్ అని తెలిపాడు. వేర్వేరు బ్యాట్స్‌మెన్‌లకు ఎలా బౌలింగ్ చేయాలో చూపిస్తాడని.. జస్సీ బాయ్ లేకపోతే అదనపు బాధ్యత తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని.. కానీ తాను అదనపు ఒత్తిడి తీసుకోకుండా అన్ని విషయాలను సులభంగా ఉంచేందుకు ప్రయత్నిస్తానని సిరాజ్ చెప్పుకొచ్చాడు. బుమ్రా గైర్హాజరీలో సిరాజ్ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇదిలా ఉండగా.. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 16.2 ఓవర్లు వేసి 86 పరుగులు ఇచ్చి నాలుగు కీలక వికెట్లు తీశాడు. ఓలీ పోప్, జోరూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్‌ను పెవిలియన్‌కు పంపాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఐదు ఓవర్లు వేసి 15 పరుగులకు ఓ వికెట్ తీశాడు.

## ఇక చెన్నై సూపర్ కింగ్స్‌కు బ్యాటింగ్ సమస్య కాదు.. గత సీజన్‌లో ప్రదర్శనపై మహేంద్ర సింగ్ ధోనీ కామెంట్స్ వైరల్..!

రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తే రాబోయే ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ మరింత బలపడుతుందని ఆ జట్టు సీనియర్ ప్లేయర్, కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అభిప్రాయపడ్డాడు. గత సీజన్‌లో కెప్టెన్ గైక్వాడ్ మధ్యలోనే మోచేయి గాయం కారణంగా టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. దాంతో గైక్వాడ్ స్థానంలో ధోనీ సీఎస్‌కే కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన జట్టు బ్యాటింగ్ ఇబ్బందికరంగా ఉన్నది. ముగిసిన గత సీజన్‌లో 14 మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో పదో స్థానంలో నిలిచింది. చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ.. చెన్నై జట్టు గైక్వాడ్‌ను కొనసాగిస్తుందని తెలిపాడు. బ్యాటింగ్ ఆర్డర్ గురించి కొంచెం ఆందోళన పడ్డామని.. కానీ ప్రస్తుతం బ్యాటింగ్ ఆర్డర్ స్థిరపడిందని భావిస్తున్నానని చెప్పారు. గాయపడ్డ రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తాడంటూ సంతోషం వ్యక్తం చేశాడు. ఈ ఏడాది చివర్లో మినీ వేలంతో జట్టను మరింత బలోపేతం చేయడానికి ఫ్రాంచైజీ



ప్రయత్నిస్తుందని తెలిపాడు. తాము ఈ సీజన్‌లో నిర్లక్ష్యంగా ఉన్నామని తాను చెప్పలేనని.. అయితే, అధిగమించాల్సిన లోపాలు కొన్ని ఉన్నాయని తెలిపాడు. డిసెంబర్‌లో జరుగబోయే మినీ వేలంతో ఆ లోపాలను అధిగమించేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పాడు. ఏప్రిల్ 8న ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రీతురాజ్ గైక్వాడ్ చివరి మ్యాచ్ ఆడాడు. ఈ సందర్భంగా ధోనీ గత రెండు సీజన్లలో సూపర్ కింగ్స్ ప్రదర్శన ఊహిం చినదాని కంటే బాగా లేదని అంగీకరించాడు. లోపాలను గుర్తించడం జట్టుకు ముఖ్యమని సీనియర్ ఆటగాడు తెలిపాడు. గత సీజన్‌లో జట్టుకు అంతా ఏమీ బాగా జరుగలేదని.. ఆశించిన మేర ప్రదర్శన ఇవ్వలేకపోయామని చెప్పాడు. కానీ, తప్పిదాల నుంచి నేర్చుకోవడం ముఖ్యమైందని తాను భావిస్తున్నానని.. ఈ సీజన్ బాగా లేదని.. ఎక్కడ తప్పుడు జరిగిందనే ప్రశ్నను ఎదుర్కోవాల్సి ఉంటుందని.. ఇదే ప్రశ్న తాము గత ఏడాది కూడా ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చాడు టీమిండియా మాజీ కెప్టెన్.

## సెంచరీ పూర్తి చేసిన సిరాజ్.. విదేశాల్లో మొనగాడు



ఓవల్ టెస్ట్‌లో భారత్ పట్టు సాధించింది. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే భారత్ మరో 9 వికెట్లు తీయాలి. ఇంకా రెండు రోజుల ఆట మిగిలి ఉంది. ఇదే మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలవాలంటే మరో 324 పరుగులు చేయాలి. చేతిలో 9 వికెట్లు ఉన్నాయి. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇం?గ్లండ్ వికెట్ నష్టపోయి 50 పరుగులు చేసింది. బెన్ డకెట్ 34 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. సిరాజ్ అద్భుతమైన బంతిలో జాక్ క్రాలేను (14) క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రాలే వికెట్‌తో సిరాజ్ ఓ అరుదైన ఘనత సాధించాడు. విదేశీ టెస్ట్‌ల్లో సిరాజ్ 100 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ మైలురాయిని సిరాజ్ కేవలం 27 టెస్ట్‌ల్లో తాకాడు. టెస్ట్ కెరీర్‌లో మొత్తంగా 119 వికెట్లు తీసిన సిరాజ్ విదేశాల్లోనే సింహభాగం వికెట్లు తీసి ఓవర్సీస్ మొనగాడనిపించుకున్నాడు. సిరాజ్ స్వదేశంలో కేవలం 19 వికెట్లు (14 మ్యాచ్‌ల్లో) సాధించాడు. మ్యాచ్ విషయానికొస్తే.. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 396 పరుగులు చేసి ఇంగ్లండ్‌కు 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (118) సెంచరీతో కదంతొక్కగా.. ఆకాశ్‌దీప్ (66), రవీంద్ర జడేజా (53), వాషింగ్టన్ సుందర్ (53) అర్ధ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్ 5 వికెట్లు తీశాడు. అంతకుముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌటైంది. జాక్ క్రాలే (64), హ్యారీ బ్రూక్ (53) అర్ధ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ తలో 4 వికెట్లు తీశారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకే ఆలౌటైంది. భారత ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ (57) ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో అట్కిన్సన్ 5 వికెట్లతో చెలరేగాడు. ఐదు మ్యాచ్‌ల ఈ టెస్ట్ సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకపడి ఉంది.

# ఆ పోస్టర్‌తో నా కల నెరవేరింది: ఆనంద్ దేవరకొండ



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్ హీరోలుగా, వైష్ణవీ చైతన్య హీరోయిన్‌గా నటించిన చిత్రం 'బేబి'. ఎస్‌కేఎన్ నిర్మించిన ఈ చిత్రం 2023 జూలై 13న విడుదలైంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ అవార్డ్స్‌లో ఈ సినిమాకి ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్‌గా సాయి రాజేశ్, ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్‌గా పీవీఎన్‌ఎస్ రోహిత్ జాతీయ అవార్డుకి ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో చిత్రబృందం మాట్లాడారు. సాయి రాజేశ్ మాట్లాడుతూ– 'బేబి'సినిమాకు ప్రతి ఒక్కరూ హీరోనే... అంతా ప్రాణం పెట్టి పని చేశారు. మాకు వచ్చిన బెస్ట్ స్క్రీన్ ప్లే అవార్డ్ మా ఎడిటర్ విప్లవ్‌కి కూడా చెందాలి. నన్ను ఎవరూ నమ్మని రోజు ఎస్‌కేఎన్ నమ్మినందుకు థ్యాంక్స్" అని చెప్పారు. బేబి సినిమా కోసం టీమ్ మొత్తం ప్రాణం పెట్టి పని చేశాం. మా చిత్రం జాతీయ అవార్డు గెల్చుకోవడం ఆనందంగా ఉంది. నా సినిమా పోస్టర్ మీద నేషనల్ అవార్డ్ విన్నర్ అనే పేరు చూడటంతో నా కల నెరవేరిన అనుభూతి కలుగుతోందని హీరో ఆనంద్ దేవరకొండ తెలిపారు. బేబిలో ప్రేమిస్తున్నా అనే పాటకి బెస్ట్ సింగర్‌గా జాతీయ అవార్డు అందుకోనుండటం సంతోషంగా ఉందని సింగర్ పీవీఎన్‌ఎస్ రోహిత్ పేర్కొన్నారు. ఈ సినిమాలో నేనూ భాగమైనందుకు చాలా హ్యాపీగా ఉందన్నారు హీరోయిన్ వైష్ణవి చైతన్య. నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ బేబికి జాతీయ అవార్డులు రావడంతో మరిన్ని మంచి చిత్రాలు చేయాలనే బాధ్యత మాపై పెరిగిందని అన్నారు.




# తమిళ స్టార్ దర్శకులంతా ఒకే ఫ్రేములో.. నెట్టింట వైరల్‌గా మారిన పిక్

ఇటీవల సినీ పరిశ్రమలో రీ యూనియన్ ట్రెండ్ బాగా హైలైట్ అయింది. సీనియర్ నటీనటులు, దర్శకులు కలిసి గత జ్ఞాపకాలను పునరుద్ధాటిస్తూ ఆనందంగా గడిపేస్తున్నారు. ఇటీవల 90ల కాలంలో సూపర్ హిట్స్ అందించిన తమిళ్, తెలుగు నటీనటులు కలిసి రీ యూనియన్ పార్టీ చేసుకున్న సంగతి మనకు తెలిసిందే. తాజాగా, తమిళ్ సినీ పరిశ్రమకు వెలకట్టలేని కృషి చేసిన దర్శకులు ఒకే చోట సమావేశమై ఒక ఫోటో కోసం పోజ్ ఇవ్వగా, ఆ చిత్రాన్ని దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఫోటోలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, నెల్సన్ దిలీప్ కుమార్ (ఈ జెనరేషన్‌కు బాగా పరిచితమైన దర్శకుడు), శంకర్ (విజువల్ వండర్స్‌కు కేరాఫ్ అడ్రస్), మణిరత్నం (క్లాసికల్ మాస్టర్‌పీసులకు మారుపేరు), మిస్కిన్ (ఇంటెన్స్ నరేషన్‌కి పేరుగాంచిన దర్శకుడు), లింగుస్వామి (కమర్షియల్ హిట్‌లకు స్పెషలిస్ట్), మురుగదాస్ (పాన్ ఇండియా విజయాల కారకుడు), కేఎస్ రవికుమార్ (సినిమా మాస్టర్, స్టార్ హీరోల ఫేవరెట్ డైరెక్టర్) అందరు కూర్చొని ఫోటోకి పోజులిచ్చారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో షేర్ చేసిన క్షణాల్లోనే వైరల్ అవగా, తమిళ్ ప్రేక్షకులతో పాటు తెలుగు సినీ ప్రేమికులు కూడా వీరందరు ఇలా కలవడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "అందరూ కలిసి ఒకే ఫ్రేమ్‌లో ఉండడం అరుదైన సన్నివేశం", "ఈ ఒక్క ఫోటోలో సుమారు 100 బ్లాక్‌బస్టర్లు దాగున్నాయ్" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.ఈ రీ యూనియన్ పార్టీ ఎక్కడ జరిగింది? ఎందుకు సమావేశమయ్యారు అన్నదానిపై స్పష్టత రాకపోయినా, ఈ తరహా మీటింగ్‌లు టాలెంటెడ్ మేకర్స్ మధ్య బంధాన్ని బలపరిచే అవకాశం కల్పిస్తాయన్నది మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది.. సినిమా ప్రేమికులకు ఇది నిజంగా ఒక విజువల్ ట్రీట్.

# తెలుగులోకి రాబోతున్న కన్నడ బ్లాక్ బస్టర్ 'సు ఫ్రమ్ సో'





చిన్న సినిమాగా విడుదలై కన్నడలో బ్లాక్ బస్టర్ విజయం సాధించిన సినిమా తెలుగులో విడుదల కాబోతుంది. ఈ సినిమా తెలుగు రైట్స్‌ని ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ దక్కించుకుంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిపింది. జూలై 25న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తూ, విశ్లేషకుల ప్రశంసలు అందుకుంటోంది. రాజ్ బి శెట్టి సహ–నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రాన్ని జెపి తుమినాడ్ దర్శకత్వం వహించారు. హారర్ కామెడీ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం, వినూత్నమైన కథాంశంతో కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. తాజాగా ఈ చిత్రం కన్నడలో అరుదైన రికార్డును నమోదు చేసుకుంది. కేవలం రూ.3 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు రూ.28 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది. అంతేగాకుండా కేవలం మూడు రోజుల్లోనే ఈ చిత్రం 3.80 లక్షలకు పైగా టిక్కెట్లు అమ్ముడై, ఒకే రోజులో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో అత్యధిక టిక్కెట్లు అమ్ముడైన కన్నడ చిత్రంగా రికార్డు సృష్టించింది.




# వీకెండ్‌లో కింగ్‌డమ్ దూకుడు..

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ నటించిన కింగ్డమ్ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుపోతుంది. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన ఈ స్పై గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాకు మొదటి నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. భారీ అంచనాల మధ్య జూలై 31న విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ టాక్ అందుకుంది. అలాగే మొదటి రోజే భారీ వసూళ్లు రాబట్టింది. ఇప్పటివరకు విజయ్ కెరీర్ లోనే ఓపెనింగ్ రోజునే భారీ వసూల్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. ఇక ఆ తర్వాత రోజు సైతం కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది. మొదటి రోజు రూ.39 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం రెండు రోజులకు గానూ రూ.53 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టినట్లు చిత్రయూనిట్ తెలిపింది. తాజాగా కింగ్డమ్ మూవీ మూడు రోజుల కలెక్షన్స్ అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమా మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.67 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసినట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సినిమాకు 53 కోట్ల వరుక థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ఇక ఈ ఆదివారంతోపాటు వచ్చే వారం సైతం కింగ్డమ్ వసూళ్లు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో విజయ్ మాస్ యాక్షన్ అదరగొట్టారు. ఇక ఇందులో విజయ్ , సత్యదేవ్ మధ్య వచ్చే సీన్స్ ఆకట్టుకున్నాయి. అనిరుధ్ రవిచంద్రన్ అందించిన బీజీఎమ్ సినిమాకు హైలెట్ అయ్యింది. ఈ చిత్రంలో విజయ్ జోడిగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించి సంగతి తెలిసిందే.




# అప్పుడే ఓటీటీలోకి గాలి జనార్దనరెడ్డి కుమారుడి సినిమా

మాజీ మంత్రి, ప్రముఖ రాజకీయ నాయకుడు గాలి జనార్దన్ రెడ్డి కుమారుడు కిరిటీ రెడ్డి హీరోగా నటించిన మొదటి సినిమా జూనియర్. దర్శకుడు రాధాకృష్ణ రెడ్డి తెరకెక్కించిన ఈ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ లో శ్రీలీల హీరోయిన గా నటించింది. అలాగే కన్నడ నటుడు రవిచంద్రన్, జెనీలియా డిసౌజా కీలక పాత్రలు పోషించారు. జులై 18న కన్నడతో పాటు తెలుగులో ఒకేసారి విడుదలైన జూనియర్ సినిమా ఓ మోస్తరుగా ఆడింది. ముఖ్యంగా ఇందులోని వైరల్ వయ్యారి పాట సోషల్ మీడియాను షేక్ చేసింది. శ్రీలీలతో పాటు కిరిటీ రెడ్డి వేసిన స్టెప్పులు సినిమాలో హైలెట్ గా నిలిచాయి. బాక్సాఫీస్ వద్ద ఓ మోస్తరుగా ఆడిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆగస్ట్ 9 నుంచే ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు వార్తలు వస్తున్నాయి. నిజానికి ఈ సినిమా ఆగస్ట్ 15 న ఓటీటీలోకి రానుందని మొదట ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు ఒక వారం ముందే స్ట్రీమింగ్ కు రానున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వారాహి చలన చిత్రం బ్యానర్ పై తెరకెక్కిన ఈ సినిమాలో రావు రమేష్, సత్య, వైవా హర్ష, సుధారాణి వంటి ప్రముఖ టాలీవుడ్ నటులు యాక్ట్ చేశారు. అలాగే ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించడం విశేషం.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com